షేక్ హసీనాని ఇండియా నుంచి రప్పించేందుకు

## బంగ్లాదేశ్ చర్యలు



2

కలం నిఘా

WWW.KALAMNIGHA.COM


తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : సోమవారం 9 సెప్టెంబర్ 2024

మాజీ మంత్రి కన్నబాబుకు

## జర్నలిస్టు కోటాలో ఇంటి స్థలం

**హైదరాబాద్ సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కూరసాల కన్నబాబు కి జర్నలిస్టు కోటాలో తెలంగాణా ప్రభుత్వం నుంచి హౌస్ సైట్ ఖరారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన హౌసింగ్ సైట్ లిస్ట్ లో కూరసాల కన్నబాబు పేరు ఉండటం గమనార్హం.



| | | |
|---|---|---|
| 279 | ML Narasimha Reddy | Chief reporter |
| 280 | Kurasala Kannababu | Chief reporter |
| 281 | G Venkateswarlu | Sub editor |
| 282 | Kilaru Nalini | Sub editor |
| 283 | Pamarthi Hema Sundara Rao | Sub editor |
| 284 | Nelli Venugopala Rao | Senior sub-editor |
| 285 | M Raghunath | Senior sub-editor |

సంపుటి: 14, సంచిక: 156, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

నిజమైన జర్నలిస్టులు ఎవరని రేవంత్ రెడ్డికి

# అనుమానమొచ్చింది

## కొన్ని మీడియా సంస్థలు నేతలకు సేవ చేసేందుకే పుట్టుకొచ్చాయి



అసెంబ్లీలోకి, మంత్రుల వద్దకు ఎలాంటి అర్హత ఉన్న వారిని పంపించాలన్న అంశంపై ప్రతిపాదనలు పంపిస్తే, కేబినెట్‌లో చర్చించి చట్టబద్ధత కల్పిస్తాను

- జనాల స్పందనను జర్నలిస్టులందరి మీద దాడిలా మార్చేస్తున్నారు
- జనాలు చేసే దాడులను జర్నలిస్టులు అందరిపై దాడిగా చిత్రీకరించవద్దు
- చిన్న చిన్న యూట్యూబ్ ఛానళ్లు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు
- అసలైన జర్నలిస్టులను ఎలా గుర్తించాలో చెప్పండి
- ఇళ్ల స్థలం పొందిన వారిలో సీఎం రేవంత్ రెడ్డి పీఆర్ఓ అయోధ్య రెడ్డి
- 1100 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు
- జర్నలిస్టులపై సంచలన వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి
- అక్రిడేషన్‌లు అమ్ముకోవడంతో పరువు పోతుందన్న ప్రెస్ అకాడమీ చైర్మన్
- కార్డులను చూపించి బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్న శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారి కల నిజమైంది. నిజాయితీతో సమాజం కోసం పని చేసే ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లివి రిసింది. జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాల పట్టాలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే హైదరాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. 1100 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను ప్రభుత్వం విడుదల చేసింది. బషీర్‌బాద్‌లో 38 ఎకరాల భూమి పత్రాలను ప్రభుత్వం అందజేసింది. ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారిలో సీఎం రేవంత్ రెడ్డి పీఆర్ఓ అయోధ్య రెడ్డి కూడా ఉండటం గమ నార్హం. అయితే ఈ సొసైటీలోని జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు ఏళ్ల తరబడి కోర్టులో ఉండగా నేటికి వారి కల నెరవేరింది. అయితే ప్రస్తుతం ఆ సొసైటీ లోని పలువురు జర్నలిస్టులు మరణించటం బాధాకరం. ఈ కార్యక్రమంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతమున్న మీడియాపై

..మిగతా 2లో



నివాసం ఉంటున్న

# ఇళ్లను కూల్చబోం

## అనుమతులు ఉన్న వారి జోలికి వెళ్ళము

## హైడ్రా కీలక నిర్ణయం

**హైదరాబాద్ సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** హైడ్రా కీలక నిర్ణయం తీసు కుంది. నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని హైడ్రా ప్రకటించింది. ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, కొత్త నిర్మాణాలు మాత్రమే కూలుస్తున్నామని హైడ్రా పేర్కొంది. ఇప్పటికే నిర్మించి నివాస ఉండే ఇళ్లను కూల్చమని హైడ్రా వెల్లడించింది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేయొద్దని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. అయితే, ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలు లేఅవుట్లు హైడ్రా తొలగించింది. హైదరాబాద్ ట్రైసిటీలోని చెరువులకు సంబంధించి ఎఫ్టీఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నటు వంటి నిర్మాణాలు, పాటు లేఅవుట్లను హైడ్రా విభాగం ఆదివారం కూల్చివేసారు. హైదరాబాద్ ట్రై సిటీ పరిధిలోని చెరువుల్లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నటు వంటి నిర్మాణాలపై హైడ్రా విభాగం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైడ్రా విభాగం అధికారులు స్థానిక రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పోలీసుల ఆధ్వర్యంలో మాదాపూర్ లోని సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మిస్తున్నటువంటి నాలుగు అంతస్తులు , రెండు అంతస్తుల భవనాలు,

..మిగతా 2లో



## హైడ్రా కేవలం పబ్లిసిటీ స్టంట్

త్వరలోనే హైడ్రా గుట్టు రట్టు చేస్తానని కామెంట్

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శలు

2

# పెళ్లికి రుణమాఫీకి సంబంధమేంటి?




## రుణమాఫీ ఎగ్గొట్టేందుకు 31 సాకులు

## రేవంత్ ప్రభుత్వంపై హరీష్ ఫైర్

**హైదరాబాద్ సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రేవంత్ ప్రభుత్వంపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయటం లేదని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అన్నదాతలను దగా చేశారని మండి పడ్డారు. రైతు రుణమాఫీని ఎగ్గొట్టేందుకు రేవంత్ ప్రభుత్వం 31 సాకులు చూపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయింట్ ఫ్యామిలీ అని, సింగల్ ఫార్మర్ అని, ఆధార్ మిస్ మ్యాచ్ అని, రెన్యూవల్ చేసుకోలేదంటూ పలు కారణాలతో రుణ మాఫీకి మంగళం పాడారని ధ్వజమెత్తారు. రేషన్ కార్డు లేకుండా రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ మాట తప్పారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అన్నదాతల

..మిగతా 2లో



ఏపీకి పొంచి ఉన్న

# మరో గండం

## 24 గంటల్లో తీవ్ర వాయుగుండం

**అమరావతి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని.. రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఒడిశాలోని పూరీ, పశ్చిమ బెంగాల్ లోని దిఘా మధ్య ఇది తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా వేసింది. కాగా.. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు.. అల్లూరి సీతారామరాజు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఏలూరు, ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వివరించింది. విశాఖ, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఇప్పుడు భారీ వర్ష సూచనతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో.. అధికార యంత్రాంగం

..మిగతా 2లో

# మున్నేరుకు రిటైనింగ్ వాల్



## రైతులు తీవ్రంగా నష్టపోయారు

## కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుంది: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## నష్టంపై సమగ్ర విచారణ తర్వాత పూర్తిస్థాయి సహకారం

## దంసలాపురం, రాకాసి తండాలో కేంద్రమంత్రి పర్యటన

**హైదరాబాద్ సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మున్నేరు పరివాహక ప్రాంతానికి అడ్డుగా రిటైనింగ్ వాల్ కట్టిస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మం పట్టణంలోని 16వ డివిజన్ దంసలాపురంలో పర్యటించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ సహా పలువురు నేతలు ఉన్నారు. భారీ వరదల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాల్ని పరిశీలించారు. వరద బాధితులతో మాట్లాడి నివారణ

..మిగతా 2లో

దళపతి విజయ్ పార్టీకి

## ఎన్నికల కమిషన్ గుర్తింపు



**చెన్నై, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తమిళ్ స్టార్ హీరో దళపతి విజయ్‌కి కేంద్ర ఎన్నికల కమిషన్ గుడ్ న్యూస్ చెప్పింది. దళపతి విజయ్ స్థాపించిన రాజకీయ పార్టీ

..మిగతా 2లో



యూపీలో

## ఘోర ప్రమాదం

## కూలిన బిల్డింగ్.. 8 మంది మృతి

**లక్నో, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** దేశమంతటా వినాయక చవితి వేడుకల వేళ ఉత్తర ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. యూపీ రాజధాని

..మిగతా 2లో



2

ప్రకాశం బ్యారేజీ గేట్లు పరిశీలించిన

## సీఎం చంద్రబాబు



2

## పీఓకే ప్రజలు భారత్‌లో చేరాలి

పాకిస్తాన్‌లా కాకుండా సొంత వారిలా చూస్తాం: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ప్రకాశం బ్యారేజీ గేట్లు పరిశీలించిన
# సీఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ప్రకాశం బ్యారేజీ గేట్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. గేట్ల నిపుణుడు కన్నయ్యనాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లను పరిశీలించారు. కృష్ణానది ప్రవాహం గురించి ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుంచి భారీగా ప్రవాహం వస్తుందని ఇంజినీర్లు సీఎంకు వివరించారు. కౌంటర్ వెయిట్ల నిర్మాణంలో కృషి చేసిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతకు నివేదిక ఇవ్వాలని సీఎం కోరారని కన్నయ్య నాయుడు తెలిపారు. డ్యామ్‌కు, గేట్లకు ప్రమాదం జరగకుండా.. ప్రవాహానికి అడ్డుగా ఉన్న నాలుగు బోట్లు తీయాల్సిన అవసరముందన్నారు.

# నేను గెలిస్తే.. వారందరూ జైలుకే
## ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఎన్నికల సమయంలో అవినీతికి పాల్పడే వారిని ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేశారు. తాను అధికార పీఠమెక్కాక అవినీతిపరులందరిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వారికి కఠిన శిక్ష అమలు చేస్తుందని పేర్కొన్నారు. "దయచేసి జాగ్రత్త వహించండి. అధ్యక్ష ఎన్నికల్లో నేను గెలిస్తే.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఓటింగ్‌లో అనైతిక చర్యలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు. న్యాయవాదులు, రాజకీయ నాయకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అధికారులు అందరికీ అదే వర్తిస్తుంది. పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది. ఓటింగ్‌లో అవినీతికి పాల్పడినట్లు తేలితే.. మునుపెన్నడూ చూడని విధంగా చర్యలు ఉంటాయి. దీర్ఘకాల జైలు శిక్షలు ఉంటాయి. తద్వారా న్యాయ దుర్వినియోగం మళ్లీ జరగదు" అని ట్రంప్ హెచ్చరించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని చవి చూశారు. నాడు ఎన్నికల వేళ అవినీతి జరిగిందంటూ ఆయన ఆరోపించారు. కానీ, దాన్ని రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో అవి ఆరోపణలుగా మిగిలిపోయాయి. దీంతో ఓటింగ్ వేళ మరోసారి అవినీతి జరగకుండా ఉండాలనే ఆయన ఈ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. అవినీతి జరిగితే.. అధికారం చేపట్టగానే వారిపై చర్యలు తీసుకుంటానని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. కాగా.. త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకోగా.. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకెళుతున్నారు. మరోవైపు ట్రంప్ అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన ట్రంప్, కమలా హారిస్ త్వరలోనే ముఖాముఖిగా ఎదురుపడనున్నారు. ఈ నెలలోనే వీరిద్దరూ తొలి డిబేట్‌లో పాల్గొననున్నారు. ఈ డిబేట్‌పై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# నివాసం ఉంటున్న ఇళ్లను కూల్చబోం

మొదటి పేజీ తరువాయి...

ముప్పైకిపైగా షెడ్ లను అధికారులు కూల్చివేసి పది ఎకరాల చెరువు భూమిని అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఇదే రీతిలో దుండిగల్ కొత్వా చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి పదకొండు డూప్లెక్స్ విల్లా భవనాలను అధికారులు తొలగించి రెండు ఎకరాల చెరువును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో అమీనా పూర్ పెద్ద చెరువు ఎఫ్. టి. ఎల్, బఫర్ జోన్ పరిధిలోని యాభై ఒక ఎకరాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, అలాగే రోడ్లను సైతం ఆక్రమిస్తూ పద్మావతి నగర్ లో ఏర్పాటు చేసిన అక్రమ లేవుట్ కు సంబంధించిన ప్రహరీ గోడతో పాటు రెండు సెక్యూరిటీ గదులను అధికారులు తొలగించారని హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ వెల్లడించారు. ముఖ్యంగా నగరవాసులు ఇకపై తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకొనే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రధానంగా అపార్ట్మెంట్లు, వ్యక్తిగత ఇండ్లు అలాగే స్థలాలు కొనుగోలు చేసే ముందు ఇవి ఎఫ్. టి. ఎల్, బఫర్ జోన్ పరిధిలో వుందా లేదా అని ముందుగా ప్రజలు నిర్ధారించుకొవాలని హైడ్రా కమిషనర్ ప్రజలకు సూచించారు.

# పెళ్లికి రుణమాఫీకి సంబంధమేంటి?

మొదటి పేజీ తరువాయి...

పాలిట యమపాశంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా 490 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీష్ రావు విమర్శించారు. రుణమాఫీ కానందు వల్లే మేడ్చల్ జిల్లా వ్యవసాయ కార్యాలయంలో సురేందర్ రెడ్డి అనే రైతు ఉరివేసుకుని సూసైడ్ చేసుకున్నాడని మండిపడ్డారు. సురేందర్ రెడ్డిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని హరీష్ ఆరోపించారు. రుణ మాఫీకి రేషన్ కార్డు లింక్ పెట్టడం వల్లే ఆయన ప్రాణాలు తీసుకున్నాడని ఆరోపించారు. ఈ విషయం బాధితుడే తన బ్యాంక్ పాస్ బుక్‌పై సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడని హరీష్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతికాని తనంవల్లనే రైతుల ప్రాణాలు పోతున్నాయన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల పెళ్లి కాకపోతే కూడా రుణమాఫీ వర్తించలేదని.. పెళ్లికి దీనికి సంబంధ ఏంటని హరీష్ ప్రశ్నించారు. ఇప్పటికీ 21లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ కాలేదని విమర్శించారు. ఈ పథకం కిదం లబ్దిపొందిన అన్నదాతల కంటే కంటే పొందని రైతులే ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఆయా రైతులు ఇప్పటికీ బ్యాంకులు, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతర రైతులకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు. ఇక రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో ఇప్పటికీ తేలటం లేదన్నారు. ఈ అంశంపై ఇప్పటికీ స్పష్టతనివ్వటం లేదన్నారు. రైతులకు ఇస్తామన్న పంట బోనస్ బోగస్ అయ్యిందని దుయ్యబట్టారు. 15 ఆగస్టు నాటికి పూర్తి స్థాయిలో రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి రైతన్నలను నిలువునా మోసం చేశారని ఫైరయ్యారు. రైతులను మోసం చేసిన రేవంత్ వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రైతులెవరూ బలవంతపు ఆత్మహ్యతలు చేసుకోవాల్సిన పనిలేదని.. మీ పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హరీష్ రావు భరోసా ఇచ్చారు.

## నిజమైన జర్నలిస్టులు ఎవరని రేవంత్ రెడ్డికి
# అనుమానమొచ్చింది

మొదటి పేజీ తరువాయి...

కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం చాలా మీడియా సంస్థలు పుట్టుకొచ్చాయని, అందులో రాజకీయ నేతలకు పనిచేసేవే ఎక్కువగా ఉన్నాయని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అసలైన జర్నలిస్టులు వీళ్లే అని ఎలా గుర్తించాలో చెప్పాలంటూ, కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులను ప్రశ్నించారు. చిన్న చిన్న యూట్యూబ్ ఛానళ్ల వాళ్లు కూడా తాము జర్నలిస్టులమంటూ వచ్చి ఇష్టారీతిన మాట్లాడుతుండటంతో, జనాల నుంచి వస్తున్న స్పందనను జర్నలిస్టులందరి మీద దాడిలా మార్చేస్తున్నారని వివరించారు. జర్నలిస్టులమని చెప్పుకునే కొంతమంది రాజకీయ కార్యకర్తలు చేస్తున్న పనికి ఫలితంగా జనాలు చేస్తున్న దాడులను జర్నలిస్టులందరి మీద జరుగుతున్నట్టుగా భావించొద్దని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీలోకి గానీ మంత్రుల దగ్గరికి గానీ ఎలాంటి అర్హత ఉన్న వారిని పంపించాలన్న అంశంపై కొన్ని విధివిధానాలు రూపొందించి ఇస్తే.. దాన్ని కేబినెట్‌లో చర్చించి చట్టబద్ధత తీసుకొచ్చే బాధ్యత తాను



తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పలు విషయాలను ప్రస్తావించారు. జిల్లాలు, మండలాల్లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, కానీ హైదరాబాద్‌లో ఉన్న మీడియా వాళ్లకే చాలా ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అర్హులైన అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2016 అక్రిడేషన్ రూల్స్‌లో చాలా పొరపాట్లు దొర్లాయని అభిప్రాయపడ్డారు. అక్రిడేషన్ జారీకి భాషా, కులం, మతంతో సంబంధం ఉండకూడదన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన పత్రికలను చూడాలన్నారు.

నిబంధనలు పాటిస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా ప్రయత్నం చేస్తామని శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. అక్రిడేషన్ కార్డులు అమ్ముకుంటున్నారని దాని వల్ల పరువుపోతోందని కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రిడేషన్ కార్డు చూపించి కొందరు సామాన్యులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు. ప్రెస్ అకాడమీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించాలని నైతిక ప్రమాణాలు పెంచాలన్నారు. రెండు మూడు రోజులు శిక్షణ తరగతులు పెట్టాలని సెమినార్స్, వర్క్ షాప్స్ నిర్వహించాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# హైడ్రా కేవలం పబ్లిసిటీ స్టంట్

మొదటి పేజీ తరువాయి...

రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారిన హైడ్రా.. మరోసారి దూకుడు పెంచింది. మధ్యలో భారీ వర్షాల కారణంగా కాస్త సైలెంట్ అయిన హైడ్రా.. వానలు తగ్గుముఖం పట్టటంతో టాప్ గేర్ వేసినట్టు కనిపిస్తోంది. ఏక కాలంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న అక్రమ కట్టడాలపైకి బుల్డోజర్లు పంపించి.. నిర్ధాక్షిణ్యంగా కూల్చేస్తోంది. మరోవైపు.. హైడ్రా కూల్చివేతలపై రాజకీయ నేతల నుంచి విమర్శలు కూడా అదే స్థాయిలో వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే.. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మణికొండలోని అల్కపూర్ టౌన్ షిఫ్ సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో తన కుమారుడు కార్తిక్ రెడ్డితో కలిసి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సబితా.. హైడ్రా అనేది ఒక పబ్లిసిటీ స్టంట్ మాత్రమేనని అభివర్ణించారు. మీడియా, సోషల్ మీడియాలో హడావుడి చేయడం తప్పా.. హైడ్రాకు ఏం పని లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర రాజధానిలో మాజీ సీఎం కేసీఆర్ మార్క్ లేకుండా చేసేందుకే.. హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. 8 నెలలుగా కేసీఆర్ మీద అన్ని రకాలుగా బురదజల్లే కార్యక్రమాలే చేపడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రకరకాలుగా ప్రయత్నిస్తున్నా.. కేసీఆర్ మార్క్ చెరిపి వేయడంలో విఫలమవుతూనే ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమవుతూ వస్తుండటంతో.. కొత్తగా హైడ్రాను రంగంలో దించి సామాన్యులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదిలా ఉంటే.. ఔటర్ రింగు రోడ్డు చుట్టూ 30 వేల ఎకరాల్లో 4 లక్షల అక్రమ నిర్మాణాలు ఉన్నాయని.. అందులో 10 శాతం కూల్చేసినా గొప్ప విషయమేనని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రోజుకు నాలుగు దిక్కుల్లో హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని.. ఆ సంస్థకు ఒక ప్రణాళిక లేదని ఆరోపించారు. ఏ ఒక్క చెరువును సరియైన పద్ధతిలో కాపాడింది లేదని.. ఫలితంగా సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. సామాన్యుల ఉసురు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా తాకుతుందని విమర్శించారు. గత 30 ఏళ్ల క్రితం పైసా పైసా కూడబెట్టుకొని నిర్మాణాలు చేసుకుంటే.. ఈరోజు వచ్చి ఆ నిర్మాణాలన్నింటినీ అక్రమం అంటూ కూల్చివేస్తుంటే గుండెపోటు వచ్చి చనిపోతారని వివరించారు. అలా జరిగితే ఈ పాపం ఎవరిదో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. హైడ్రా అంటేనే ఒక డ్రామా అని.. ఆ డ్రామా గుట్టును త్వరలోనే రట్టు చేస్తామని సబితా ఇంద్రా రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# మున్నేరుకు రిటైనింగ్ వాల్

మొదటి పేజీ తరువాయి...

చర్యలు, పునరావాస కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం నుంచి వరద విపత్తుల సంస్థ ద్వారా నష్టంపై సమగ్ర విచారణ అందిన వెంటనే కేంద్రం నుంచి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం రాకాసి తండాకు వెళ్లారు నేతలు. అక్కడ మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, ప్రధాన మంత్రి మోదీ ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చానని అన్నారు. రాకాసి తండా ప్రజలు వరద కారణంగా సర్వస్వం కోల్పోయారని, పంట పొలాల్లో ఇసుక మేటలు ఉన్నాయని తెలిపారు. గ్రామస్థులు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారని, అందరి ఆమోదం ప్రకారం రాకాసి తండాను సురక్షిత ప్రాంతానికి మార్చే ఏర్పాటు చేయాలన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించి ఆర్థిక సాయం అందించి రైతులు సాగు చేసుకునే విధంగా చేయాలని చెప్పారు. వరద బాధితులు ధైర్యంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని తెలిపారు. ఇల్లు కోల్పోయిన వారికి వసతి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వ పరిశీలకులను రప్పించి నష్టం అంచనా వేశామని, బాధితులకు సహాయం అందేలా చర్యలు చేపట్టామని వివరించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ వరద బాధితులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు కిషన్ రెడ్డి. రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు అనేక జిల్లాలు జలమయం అయ్యాయని అన్నారు. నష్టపోయిన వారికి అండగా ఉండేం దుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మొన్న వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ రాగా, ఇప్పుడు



కిషన్ రెడ్డి వచ్చారని చెప్పారు. కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని అంచనా వేసి పంపించాలని కిషన్ రెడ్డి సెక్రెటరీని ఆదేశించారని తెలిపారు. ఇక్కడ జరిగిన విపత్తుని దేశ విపత్తుగా తీసుకోవాలన్నారు. రాజకీయాలు ముఖ్యం కాదు, ప్రజలను కాపాడటమే ముఖ్యమని కేంద్రం చేయూతనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ అంటే గతంలో మాదిరి ధనిక రాష్ట్రం కాదని ప్రధాన మంత్రికి ఈ విషయాన్ని తెలియజేశామని గుర్తు చేశారు. విపత్తు మొదలైన రోజే ప్రధాన మంత్రి మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అండగా ఉంటామని చెప్పారన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం శవాల మీద చిల్లర ఏరుకుంటోందని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోకుండా రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతోందని మండిపడ్డారు పొంగులేటి.

## దళపతి విజయ్ పార్టీకి
# ఎన్నికల కమిషన్ గుర్తింపు

మొదటి పేజీ తరువాయి...

'తమిళగ వెట్రి కళగం'ను ఎన్నికల కమిషన్ అధికారికంగా గుర్తించింది. ఈ విషయాన్ని టీవీకే పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం నిర్ణయంపై విజయ్‌తో పాటు ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'తమిళగ వెట్రి కళగం'ను రాజకీయ పార్టీగా నమోదు చేయాలని మేము గత ఫిబ్రవరి 2వ తేదీన భారత ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నాము. మన దేశ ఎన్నికల సంఘం దీనిని చట్టబద్ధంగా పరిగణించి ఇప్పుడు మన పార్టీని రాజకీయ పార్టీగా నమోదు చేసి, రిజిస్టర్డ్ పార్టీగా ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనేందుకు అనుమతించింది. దీన్ని మీకు తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది' అని విజయ్ చెప్పారు. కాగా, 2026 ఎన్నికల లక్ష్యంగా తాను తన పార్టీ తరఫున ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మంచి విజయ్ పై ప్రజల్లో సానుకూలత కనిపిస్తోంది. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో విజయ్ మాట్లాడిన మాటలు గుర్తు చేసుకున్నారు. రాజకీయ ప్రయాణంలో అనేక సమస్యలు ఎదురవుతాయని, ఎన్ని విమర్శలు ఎదురైన చిరునవ్వుతో ఎదుర్కోవాలని విజయ్ చెప్పారు. ఎవరిపైనా పోరాటం చేయాల్సిన అవసరం లేదని, ప్రజా సమస్యలపైనే పోరాటం చేయాలని విజయ్ చెప్పిన మాటలు ఇంకా ప్రజల్లో ఉండడం విశేషం. తన పొలిటికల్ పార్టీ దేనికోసం పనిచేయాలనే క్లారిటీ విజయ్ కి ఉండడంతో రెస్పాన్స్ బాగా వస్తోంది. ఇదిలా ఉండగా, చెన్నై శివారు పనైయూర్‌లోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయ్ జెండాను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ జెండాలో పైన, కింది భాగంలో ఎరుపు, మధ్యలో పసుపు రంగులు ఉన్నాయి. మధ్యలో ఎరుపురంగు వృత్తాకారం లోపల శిరీష పుష్పం, చుట్టూ నక్షత్రాలు ఉన్నాయి. ఇందులో ఐదు నీలం, మిగతావి పచ్చ రంగులో ఉన్నాయి. శిరీష పుష్పానికి రెండు వైపులా ఘీంకరించే ఏనుగు రూపాలు ఉన్నాయి.

## షేక్ హసీనాని ఇండియా నుంచి
# రప్పించేందుకు బంగ్లాదేశ్ చర్యలు

మొదటి పేజీ తరువాయి...

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటా ఉద్యమం షేక్ హసీనా ప్రధాని పదవికి ఎసరు తెచ్చింది. రిజర్వేషన్ కోటా హింసాత్మకంగా మారడంతో, ఆ దేశ ఆర్మీ అల్టిమేటం ఇవ్వడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, ఇండియా పారిపోయి రావాల్సి వచ్చింది. ప్రస్తుతం నోబెల్ విన్నర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఇదిలా ఉంటే, షేక్ హసీనాని తమకు అప్పగించాలని పలువురు బంగ్లా నేతలు భారత్‌కి అల్టిమేటం విధిస్తున్నారు. స్థాయి మరిచి భారత్‌ని హెచ్చరించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఆ దేశంలోని బీఎన్పీ పార్టీ, జమాతే ఇస్లామీ పార్టీ నేతలు హసీనాను అప్పగించాలని కోరుతున్నాయి. రిజర్వేషన్ కోటా అల్లర్లలో జరిగిన మరణాలకు షేక్ హసీనా కారణం అని చెబుతూ ఆమెపై వందలాది కేసులు నమోదయ్యాయి. వీటిలో ఎక్కువగా హత్య కేసులు కూడా ఉన్నాయి. ఇదిలా ఉంటే తాజాగా సామూహిక హత్యలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఆమెని విచారించేందుకు బంగ్లాదేశ్ షేక్ హసీనాను భారత్ నుంచి రప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆ దేశ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌కి కొత్తగా నిమమితులైన చీఫ్ ప్రాసిక్యూటర్ ఆదివారం తెలిపారు. ఆగస్టు 05న ఆమె భారత్ పారిపోయి వచ్చారు. నేరస్తుల అప్పగింత ఒప్పందం కింద ఆమెను తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ చీఫ్ ఎండీ తాజుల్ ఇస్లాం పేర్కొన్నారు. "సామూహిక హత్యలు మరియు మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు సంబంధించి షేక్ హసీనాతో సహా నిందితులందరిపై అరెస్టు వారెంట్లు జారీ చేయడానికి మేము అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌లో దరఖాస్తు చేస్తాము," అని విలేకరులు సమావేశంలో అన్నారు. కొత్త కేసుల విచారణకు సంబంధించి ప్రస్తుత అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ చట్టానికి సవరణలపై ప్రభుత్వంతో సంప్రదించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తాత్కాలిక ప్రభుత్వ ఆరోగ్య సలహాదారు నూర్జహాన్ బేగం ప్రకారం.. ఈ అల్లర్లలో 1000 మందికి పైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. గత నెలలో హసీనా, మరో తొమ్మిది మందిపై మారణహోమం, మానవత్వానికి వ్యతిరేకంగా నేరాల ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభమైంది.

## ఏపీకి పొంచి ఉన్న
# మరో గండం

మొదటి పేజీ తరువాయి...

అప్రమత్తమైంది. మరోవైపు.. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో సీఎం చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో పరిస్థితులు, నమోదైన వర్షపాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను కలెక్టర్లు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు.

**ఈ జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు..**

బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం బలపడి తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్లో వర్షాలు దంచికొడుతున్నాయి. మరోవైపు.. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు పడుతున్నాయి. రానున్న 24 గంటల్లో పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో.. రేపు ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు జిల్లా కలెక్టర్లు.

**విశాఖ:**

విశాఖలో వర్షాలు భారీగా కురుస్తున్నాయి. ఈ కారణంగా సోమవారం స్కూళ్లకు సెలవు ప్రకటించారు. అనకాపల్లి, అల్లూరి, విశాఖ జిల్లాల్లో విద్యాసంస్థలు తెరవవొద్దని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.

**ఏలూరు:**

ఏలూరులో కూడా కుండపోత వర్షం కురుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో రేపు జిల్లాలోని అన్ని స్కూళ్లకు అధికారులు సెలవు ప్రకటించారు. జిల్లాలో నమోదవుతున్న అధిక వర్షపాతం కారణంగా జిల్లా అధికారులు వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలలో నిమగ్నమై ఉంది. ఈ క్రమంలో.. రేపు కలెక్టర్ కార్యాలయము నందు, జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి వెల్లడించారు.

**పశ్చిమ గోదావరి:**

ఏలూరులో భారీ వర్షం పడుతుంది. భారీ వర్షాల నేపథ్యంలో రేపు జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అంతేకాకుండా.. రేపు జరగాల్సిన మీకోసం కార్యక్రమం రద్దు చేశారు. సెలవును అన్ని పాఠశాలలు తప్పనిసరిగా అమలు చేయాలని, అమలు చేయని పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరించారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

## యూపీలో
# ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

లక్నో పరిధిలోని ట్రాన్స్ పోర్ట్ నగర్ లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్థుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాదంలో వందలాది మంది భవన శిథిలాల మధ్య ఇరుక్కుపోయారు. 30 మందికి పైగా బయటపడ్డారు. వారిని సురక్షితంగా బయటకు తెచ్చామని అధికారులు చెబుతున్నారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. భవనానికి సంబంధించిన మరమ్మతు పనులు జరుగుతున్నాయి. ఉన్నట్లుండి పిల్లర్లు విరిగిపోయాయి. దీనితో భవనం పెద్ద శబ్దం చేస్తూ కూలిపోయింది. సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీసు, రెస్క్యూ బృందాలు అక్కడికి చేరుకున్నారు. వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియవలసి ఉంది. ఈ ఘటనపై సీఎం ఆదిత్యానాథ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సాయం అందించాలని..వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను కోరారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అన్నారు. ప్రమాదానికి జరిగిన కారణాలు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని..ఎంతటి వారినైనా వదిలేది లేదని..ఎటువంటి రాజకీయ ఒత్తిళ్ల ఉండవని. పోలీసు అధికారులకు పూర్తి స్వేచ్ఛ నిచ్చామని అన్నారు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

# పీఓకే ప్రజలు భారత్‌లో చేరాలి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** పాక్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లోని ప్రజలు భారత్‌లో చేరాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అభ్యర్థి రాకేష్ సింగ్ ఠాకూర్‌కి మద్దతుగా రాంబన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. పీఓకే ప్రజలు భారత్‌లో వచ్చి చేరాలని, వారిని విదేశీయుల్లా చూసే పాకిస్తాన్‌లా కాకుండా సొంతవారిలా ఆదరిస్తామని చెప్పారు. ఆర్టికల్ 370 గురించి నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి హామీ ఇవ్వడాన్ని ఆయన ప్రస్తావించారు. ఎన్సీ మేనిఫెస్టోలో ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని హామీ ఇచ్చింది. అయితే, ఈ హామీ గురించి మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఎన్సీ, కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బీజేపీ ఉన్నంత కాలం జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370ని తీసుకురావడం అసాధ్యమని చెప్పారు. ఆగస్టు 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, 2014 ఎన్నికల తర్వాత తొలిసారిగా ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. బీజేపీ, పీడీపీలు ఒంటరిగా పోటీ చేస్తుండగా, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)-కాంగ్రెస్‌లు కలిసి కూటమిగా పోటీలో నిలిచాయి. ఆర్టికల్ 370, 35-ఏ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన మార్పుని రాజ్‌నాథ్ స్వాగతించారు. గతంలో ఇక్కడి యువకులు పిస్టల్స్, రివాల్వర్లను కలిగి ఉండేవారని, ఇప్పుడు వారి చేతుల్లో ల్యాప్‌టాప్, కంప్యూటర్లు ఉన్నాయని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 2014 తర్వాత, ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరగబోతున్నాయి. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి 3 దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.



తెలంగాణ రాష్ట్ర నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ను హైదర్ గూడ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు పిలుపుమేరకు కలిసి చేతికి పుష్పగుచ్ఛమునందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎంసి మహిళ అధ్యక్షురాలు శ్రీలత నాయక్, ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శారద గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రమణి రెడ్డి పాల్గొన్నారు.

*–మేడిపల్లి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

## ముంపు ప్రాంతాలను సందర్శించిన ఆర్.పి.ఐ బృందం



**గోకవరం, సెప్టెంబర్ 8 (నిఘ న్యూస్):** బుడ మేరు ముంపు వల్ల ముంపుకు గురైన విజయవాడ లోని సింగ్ నగర్, రాజేశ్వరి నగర్ లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పిట్టా వరప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంజి పూర్ణిమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, పి.జానకి రామారావు, పి.నాగరాజుల బృందం పర్యటించి బాధితులను కలిసి పరామర్శించారు. గత వారం రోజులుగా నీట మునిగిన ప్రాంతాలన్నీ తిరిగి బాధితుల సమస్యలు, వారికి అందుతున్న సౌకర్యాలు స్వయంగా పరిశీలించి తెలుసుకున్నారు. అనంతరం ప్రకాశం బ్యారేజ్ ను సందర్శించారు. వరద నీటిలో కొట్టుకొచ్చిన బోట్లను,వాటి వల్ల దెబ్బతిన్న 6 7, 69 పిల్లర్లను పరిశీలించారు. దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ ల స్థానంలో కొత్తవి సిద్ధం చేస్తున్న, సిబ్బంది ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## నేడు పీజీఆర్ఎస్ రద్దు

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**కోరుకొండ, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధిక వర్షపాతం నమోదు కానున్న దృష్ట్యా జిల్లా అధికారులు మండల విద్యాధికారులు మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండి విపత్తు నిర్వహణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కానున్న దృష్ట్యా సోమవారం (సెప్టెంబరు 9 వ తేదీ) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) రద్దు చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాస్థాయి డివిజన్ మండల స్థాయి పరిధిలో నిర్వహించే ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే పీజీఆర్ఎస్ ను రద్దు చెయ్యడం జరిగిందని తెలిపారు.

## నిమజ్జనం ఏర్పాట్లను పరిశిలించిన రాచకొండ సీపీ



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సఫిల్ గూడ, ఎదులాబాద్, కాప్రా చెరువులను రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు ఆదివారం సందర్శించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం కూడా రాచకొండ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద క్రేన్లు, బారికేడ్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట డిసిపి పద్మజ, ఇతర అధికారులు ఉన్నారు.



పాకాల మండలంకు చెందిన జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మస్తాన్ భాష కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ గౌడ్ బొమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

*–చంద్రగిరి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

# జిహెచ్ఎంసి నీటి తొట్లలో నిమజ్జనం చేయాలి

### మట్టి వినాయక విగ్రహాన్ని నీటి తొట్టిలో నిమజ్జనం చేసిన మెడికల్ ఆఫీసర్ డా.హేమలత



**అంబర్ పేట్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పరిధి పరిధిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత తెలిపారు. వినాయక చవితి సందర్భంగా తమ ఇంట్లో ప్రతిష్టించిన మట్టి వినాయకుడిని అంబర్ పేట ఎస్ టి పి రోడ్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నీటి తొట్టిలో ఆమె నిమజ్జనం చేసి పువ్వులు,పత్రిని అక్కడే ఉన్న డస్ట్ బిన్ లో వేయాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వినాయక మండపాల పరిసరాలలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అంబర్ పేట ఎస్ టి పి రోడ్ లో జిహెచ్ఎంసి ఒక పెద్ద, రెండు చిన్న హౌస్(ఫాంట్లను) లను ఏర్పాటు చేసిందన్నారు. స్థానిక ప్రజలు తమ ఇండ్లలో బస్తీలు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను సమీపంలోని ఎస్ టి పి రోడ్ లోని నీటి తొట్టిలలో నిమజ్జనం చేయాలని సూచించారు. పువ్వులు, పత్రి ఇతర సామాగ్రి ఇక్కడికి తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో వేయాలని కోరారు. అలాగే ఎస్ టి పి రోడ్ లో మొబైల్ టాయిలెట్స్ ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తద్వారా పర్యావరణ పరిరక్షణలో మనమంతా భాగస్వామ్యం కావచ్చన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువును సందర్శించిన రాచకొండ సీపీ సుధీరా బాబు



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** వినాయక నిమజ్జనం సందర్భంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రాచకొండ పోలీసు కమీషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువును ఆదివారం ఆయన సందర్శించి నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించారు. ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువులో జరిగే నిమజ్జన కార్యక్రమంలో ఎన్ని విగ్రహాలు నిమజ్జనం చేస్తారు. ఏ ప్రాంతాల నుండి తీసుకువస్తారని అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేయనున్న బందోబస్తు గురించి వివరాలు తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గజ ఈతగాళ్లు నిరంతరం బాటులో ఉండాలన్నారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య బృందంతో పాటు ఇరిగేషన్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహారించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీపీపీ పద్మజారెడ్డి, ఏసీపీ చక్రపాణి, ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ ఎస్ సైదులు, పోచారం ఇటీసీ ఇన్ స్పెక్టర్ రాజ్ వర్మ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పరుశురామ్, ఎస్సైలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో... అధికారుల సూచనలు పాటించండి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**అశ్వారావుపేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రాబోయే రెండు రోజుల్లో జిల్లాకు భారీ వర్షసూచన నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ ఒక ప్రకటనను విడుదల చేశారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నం చేయొద్దని సూచించారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,నదులు,చెరువుల వద్దకు చూడటానికి వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు.వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ పనులకు , పశువులు కాయడానికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ఇతర శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా పోలీసు శాఖ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు నదులలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఎవరికైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని తెలియజేసారు.

# తిలక్ నగర్ వినాయక వేదిక వద్ద అన్నదానం



**నల్లకుంట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిలక్ నగర్ శ్రీ శివ శంకర యూత్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 అడుగుల భారీ గణనాధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం తర్వాత తిలక్ నగర్ లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం ఇదే. వినాయక చవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మంటపానికి తరలివచ్చి ఏకదంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మంటపం వద్ద 9 రోజులపాటు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు నీలగిరి దివాకర్ రావు తెలిపారు. ప్రతిరోజు మూడు క్వింటాళ్ల అన్నం వండి రుచికరమైన కూరగాయలు పప్పుతో భక్తులకు అన్న ప్రసాదాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పంపరి నర్సింగరావు, దిలీప్ జైన్, క్యాస శ్రీనివాస్ గుప్తా,సుధీర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్,అర్జున్ ముదిరాజ్ శరత్ గంగపుత్ర శైలేందర్, సురేష్ తదితరుల పర్యవేక్షణలో తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది.

# పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

### ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి



**అంబర్ పేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరంలో పది, ఇంటర్, డిగ్రీలలో మంచి ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ తెలిపారు. ఆదివారం కార్యాలయంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శివ కుమార్,కోశాధికారి బి.అశోక్, ప్రధాన సలహాదారుడు పుట్ట పాండురంగయ్య, ఉపాధ్యక్షుడు గంగిశెట్టి సత్తయ్యలతో కలిసి మాట్లాడారు. గత విద్యాసంవత్సరం ఉత్తీర్ణులైన వారు ఈ నెల 10వ తేదీ నుంచి 25వ తేదీలోపు తమ దరఖాస్తులను శివంరోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్లో గల సంఘం కార్యాలయంలో సమర్పించాలన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల లోపు కార్యాలయం తెరిచి ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు విద్యార్థి కులం, ఆధార్, మార్కుల మెమో, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జతపరచాలని చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్ 30:9391396698, 63038929705 లకు సంప్రదించాలని వారు కోరారు.

# ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

### రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై తాజుద్దీన్



**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాలతో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఏటూరు నాగారం ఎస్సై. తాజుద్దీన్ తెలియజేశారు. కాగా నేడు- రేపు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని అంతేకాకుండా వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని, భారీ వర్ష సూచన కారణంగా అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లరాదని,తడిదనం వలన విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని, శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకిగాని, రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని ఎస్సై తాజుద్దీన్ కోరారు.



గోల్నాక డివిజన్ కిషోర్ కుంజ్ స్కూల్ లైన్ లో కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మిత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య.

*–గోల్నాక, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

## భౌతిక శాస్త్రంలో నరసింహకు డాక్టరేట్



**వలిగొండ, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడిగె నర్సింహ తండ్రి యాదయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ సాధించారు. "ఫిజికల్ స్పెక్ట్రోస్కోపిక్ (ఆప్టికల్ ఈ పి ఆర్,ఎఫ్ టి ఐ ఆర్ అండ్ రామన్) క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండియావ్ డోపుడ్ ఆల్కలైన్ ఎర్త్ ఆక్సైడ్ బారేటు గ్లాసెస్ "అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రామదేవుడు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. వలిగొండ మండలంలో భౌతికశాస్త్రం విభాగంలో డాక్టరేట్ సాధించిన మొట్టమొదటి వ్యక్తి బోడిగె నరసింహ. డాక్టరేట్ సాధించిన విషయం తెలుసుకున్న దాసిరెడ్డిగూడెం గ్రామస్తులు, యువకులు అభినందనలు తెలియజేశారు.

## నూతన ఎస్సైకి జై భీమ్ సేన సన్మానం



**వలిగొండ, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ నూతన ఎస్సై యుగంధర్ గౌడ్ ను గోపరాజుపల్లి గ్రామ జై భీమ్ సేన కమిటీ అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య ఆధ్వర్యంలో సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపరాజు పల్లి మాజీ సర్పంచ్ సంగిశెట్టి రాములు,మాల మహానాడు మండల అధ్యక్షులు నీలం నరేందర్, జై భీమ్ సేన ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి విజయ్ కుమార్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగిశెట్టి రమేష్, కల్చరల్ సెక్రటరీ సినీ డైరెక్టర్ నీలం నరేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**వలిగొండ, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రం ఆవాస గ్రామమైన మల్లేపెల్లికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పల్లెర్ల మారయ్య, పడిగం సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి ఇరువురి కుటుంబ సభ్యులకు వలిగొండకు చెందిన వ్యాపార వేత్త కొండూరు భాస్కర్ సౌజన్యంతో ఇరువురి కుటుంబాలకు 5 వేల చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసుల వెంకన్న, పల్లెర్ల సుధాకర్, కొండేరు సాయి, పల్లెర్ల రాం చెంద్రం, పల్లెర్ల లక్ష్మణ్, గొల్ల క్రాంతి కుమార్, పడిగం యాదయ్య, లక్ష్మయ్య, గొల్ల గణేష్, సహదేవ, మధు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి పూజలు అందుకున్న గల్లీ బాయ్స్ గణనాథుడు



**వలిగొండ, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా, గ్రామంలోని ఎస్.సి.కమ్యూనిటీ హాల్ దగ్గర గల్లీ బాయ్స్ యూత్ గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుడికి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహ ధాత ముత్యాల పెద్ద సాయిలు రాములమ్మ, చాడ వెంకటేష్ శోభ కుటుంబం తొలి పూజ కార్యక్రమాలు నిర్వహించగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించడం జరిగింది.–

## కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన రజితా రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శాంతినగర్ హరిజన బస్తీలో రూ.40 లక్షలతో చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత రెడ్డి ఆదివారం స్లాబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలోపూర్తిచేయాలనిఅధికారులకుసూచించారు. కార్యక్రమం లో లింగంపల్లి రామకృష్ణ, ఈగ ఆంజనేయులు, అనిల్ కుమార్, జనగాం రామకృష్ణ, నాగూర్ బాషా, అన్వర్, ఆల్వాల్ భాస్కర్, రేణుక, కవిత, హరి బాబు రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండపాల వద్ద సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే



**చిలుకానగర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి చిలుకానగర్ శాఖ కన్వీనర్ రామరాజు యాదవ్ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే కు తెలిపారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. మండపాల వద్ద ఇలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామరాజు యాదవ్ తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గణనాధునికి ట్రాఫిక్ పోలీసుల పూజలు



**ఉప్పల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో గణపతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు బాగుండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణపతికి వివిధ రకాల నైవేద్యాలను ప్రసాదించినట్లు సీఐ పేర్కొన్నారు. అనంతరం ఉప్పల్ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ఎవరికి ఆటంకం కలుగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో వినాయక వేడుకలు



**ఉప్పల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వినాయక చవితి పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత టిఆర్ఎస్ సీనియర్ నేతలు కొత్త రామారావు, ముష్యం శ్రీనివాస్, మేకల మధుసూదన్ రెడ్డి, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకుల మహేందర్, అధ్యక్షుడు జట్ట కిషోర్ టిఆర్ఎస్ నేతలు పి. జితేందర్ రెడ్డి, ఆకిటి బాల్ రెడ్డి, ఏదుల కొండల్ రెడ్డి, కే జగన్,చింతల నరసింహారెడ్డి, పిట్టల నరేష్, మాస శేఖర్, ఏమాండ రామ్ రెడ్డి, సుక్క కిరణ్, గొరిగే ఐలేష్, కాలేరు జై నవీన్, సర్ మౌంట్ స్కూల్ విజేందర్ రెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వెంకట్రామిరెడ్డి, నరోత్తం రెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి కిషోర్, చంద్రమౌళి, సాగర్, యాదగిరి, దాసరాజు, అశోక్ లతోపాటు పలువురు ఉత్సవ సమితి నేతలు పాల్గొన్నారు.



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు శీలం సుధా తండ్రి గుండ గాని ముత్తయ్య గౌడ్ ఇటీవల పరమపదించడం జరిగింది. వారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా పాలెం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు వేములకొండ సోమశేఖర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు వేములకొండ వెన్న గౌడ్, మొలుగూరి గిరిధర్ గౌడ్, శీలం సోమశేఖర్ గౌడ్, వేములకొండ వెంకటేష్ గౌడ్, మొగుళ్ళ శ్రవణ్ కుమార్ గౌడ్ తదితరులు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.

*-రామంతాపూర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*



మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని పిబి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ వేడుకల్లో బాగంగా ఆదివారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

*-మల్కాజిగిరి సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

### మూసీ సుందరీ కరణ పేరుతో..

# పేదల ఇళ్లను తొలగించడం ఆపాలి: సిపిఎం

**అంబర్ పేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మూసీ సుందరీ కరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించడం ఆపాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అంబర్ పేట్ నియోజకవర్గం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మూసీ పరివాహక ప్రాంత బాధితులతో ఆదివారం గోల్నాక పరల్ గార్డెన్స్ లో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మహేందర్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన నగరంలో చెరువులు, కుంటలు, నాళాలు కబ్జా చేసిన వారిపై హైడ్రా సంస్థతో కూల్చివేతల ప్రారంభం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేతలతో పెద్దపెద్ద బడా వ్యాపార సంస్థలు, అక్రమాలకు గురిచేసిన నాయకుల ఇండ్లను తొలగించడం చాలా శుభ పరిణామం పేర్కొన్నారు. నగరంలోని చెరువులను కాపాడి పర్యావరణాన్ని రక్షించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి చొరవ చూపుతున్నారని, కానీ మూసీ సుందరీకరణ పేరుతో మూసి పరివాహక ప్రాంతంలో నివాసముంటున్న అనేకమంది పేదల ఇండ్లను కూలగొట్టి, అక్కడ పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ హొటల్స్ తీసుకొచ్చి టూరిస్ట్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానంటూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పేదలు రూపాయి, రూపాయి కూడా పెట్టి తమ రెక్కల కష్టం మీద తక్కువ ధరకు



వస్తుందని 50 గజాలు 100 గజాలు కొనుక్కొని ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, వారి ఇండ్లను కూల్చాలని నిర్ణయించడం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య పేర్కొన్నారు. ఈ చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, పార్టీ పేదల తరపున పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అంబర్ పేట్ జోన్ కమిటీ సభ్యులు జి.రాములు, బి.సుబ్బారావు, షబానా, వరలక్ష్మి, అఖిల్, రైస్ మహేష్, నరసింహ్మారెడ్డి,దుర్గ, మూసి పరివాహక ప్రాంత బస్తి వాసులు మహేష్, దుర్గా, ఉమాదేవి, నరసింహ, కృష్ణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ చీఫ్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు

**రామంతాపూర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** నూతన తెలంగాణ పిసిసి చీఫ్ గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల గడ్డ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఏఐసీసీ అధిష్టానం బీసీ నేత పై మొగ్గు చూపడం ఆనందకరమని అలాగే నిజామాబాద్ నుంచి డీఎస్ తరువాత మళ్లీ బీసీ నేతగా పీసీసీ పగ్గాలు చేపట్టిన మహేశ్ గౌడ్ మరోసారి ఇందూరు పేరును ఢిల్లీ రాజకీయాల్లో వినిపించేలా చేశారని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడినా, ఆయన పార్టీ ఎదుగుదలకు కట్టుబడి పనిచేస్తూ చేస్తున్నారని అధిష్టానం ఏ పిలుపునిచ్చినా దాన్ని అందిపుచ్చుకుని విజయవంతం చేయడంలో, రాష్ట్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేసుకున్నాడుడాని మహేశ్ కుమార్ గౌడ్. ఎన్ఎస్ఈయూఐ నుంచి విద్యార్థి నేతగా ప్రస్థానం ప్రారంభించి పెద్దల ఆశీస్సులతో లీడర్ గా తనకు తాను తీర్చిదిద్దుకుంటూ వచ్చారని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో కేంద్ర కార్మిక నాయకులు సత్యనారాయణ గౌడ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీకి శ్రీనివాస్ గుప్తా ఆత్మీయ సత్కారం

**రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ యుఐ లో చురుకైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్, పిసిసి లోను ఎన్నో పదవులను చేపట్టి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టి అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేషమైన సేవలు అందించారని ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త కొనియాడారు. అతి చిన్న వయసులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పిసిసి అధ్యక్షునిగా,



ఎమ్మెల్సీగా పదవులను చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం మంచి మనిషి, నిరంతరం ప్రజాసేవలో ఉండి, నీతికి నిజాయితీకి మారుపేరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త తనను అభినందించడాన్ని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్వాగతించారు.

# మాజీ మంత్రి మాణిక్ రావు సేవలు అమోఘం



### మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్

**తాండూరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ తాండూర్ నియోజకవర్గానికి చేసిన సేవలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయని మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్, జెడ్పీటిసి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం చంద్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలో స్వర్గీయ మాజీ మంత్రి మానిక్ రావు మహారాజ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్, జెడ్పీటిసి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, జనార్దన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ జుంటుపల్లి ప్రాజెక్టు నిర్మాణం, కోట్పల్లి ప్రాజెక్టు నిర్మాణం, తదితర ప్రాజెక్టుల నిర్మాణం చేయించారని, ఇప్పటికీ వేల ఎకరాలకు నీరు పారుతున్నాయని, తద్వారా రైతులు వ్యవసాయ పొలాల్లో పంటలు పండించుకుంటున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. మాణిక్ రావు మహారాజ్ రాజకీయ గురువుగా పేరు పొందారని వెల్లడించారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పోరాడిన మహానీయుడని వారు తెలంగాణకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింలు సార్, యాలాల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమయ్య, బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్వర పీడితులకు నాణ్యమైన వైద్య సేవలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్

**అమీర్ పేట్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** విపరీతమైన వర్షాలు కురుస్తుండడంతో దోమల కాటు వలన ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి అవుతున్నారని, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చిన వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమీర్ పేట్ పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఆసుపత్రికి వస్తున్నారని, వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో భాగంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య నిపుణులు ఆసుపత్రిలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. జ్వర పీడితులకు అనుభవజ్ఞులైన డాక్టర్లు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. వీరితోపాటు తదితర వైద్య నిపుణులు ఆసుపత్రిలో ఎల్లవేళల్లో అందుబాటులో ఉంటారని వివరించారు. అమీర్ పేట్ సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వసతి గృహాలు అధికంగా ఉండడం మూలాన, జ్వర పీడితులు ఆసుపత్రికి అధికంగా వస్తున్నారని స్పష్టం చేశారు.



డాక్టర్లు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జ్వర పీడితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని స్పష్టంగా వివరించారు. పర్యవేక్షణలో భాగంగా తనతోపాటు ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ వార్డులలో అనునిత్యం పర్యటిస్తూ, రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి నేరుగా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వర్షాలు అధికంగా కురుస్తున్నాయి. కావున ప్రజలు కాలానుగుణ వ్యాధులతో అప్రమత్తంగా ఉంటూ, పోషక విలువలు కలిగిన ఆహారం భుజిస్తూ, ఆరోగ్య నియమావళి పాటిస్తూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



గణపతి నవరాత్రి ఉత్సవాలో భాగంగా డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని జై సంతోష్ నగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*-హబ్సిగూడ, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

## వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రామంతాపూర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ లో ప్రగతినగర్, నేహ్రూనగర్, ఐశ్వర్య హైట్స్, గాంధీనగర్ వినాయక మండపాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరరావు లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు బోసాని పవన్, చాంద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, తిప్పని సంపత్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ గౌడ్ ని కలిసిన ఉప్పల్ నేతలు



**ఉప్పల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పరమేశ్వర్ రెడ్డి ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి మహేష్ గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బీసీలకు పెద్దపీట వేయడం హర్షదాయకమన్నారు. పార్టీలోనే అందర్నీ కలుపుకుపోయి పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అందరికీ న్యాయం జరుగుతుందనడానికి మహేష్ గౌడ్ నియామకమే ఒక నిదర్శనమని పేర్కొన్నారు.

## పేదలకు సేవ చేసినప్పుడే ప్రభుత్వాలకు మనుగడ

### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి



**బాలాపూర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నపుడే ప్రజలు నాయకులను గుర్తుపెట్టుకుంటారని వారినే ఆదరిస్తారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లెల్ గూడ లోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. లబ్దిదారులు బాలాపూర్ గ్రామంలోని పలు కాలనీలవాసులు పోచారం శ్రీనివాస్, రేణుక, ఎర్ర యాదయ్య, రాములమ్మ, మహేందర్, ప్రతాప్ రెడ్డి, యాదిరెడ్డి, ఆగిరెడ్డి లకు చెక్కులు అందజేశారు. నిరుపేదలు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ శ్రీరాం రెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, కంటేస్టేడ్ కార్పొరేటర్ తిమ్మని గిరీష్, హరిగౌడ్, కండికంటి అరవింద్ గౌడ్, రఫీక్, నితిన్ రెడ్డి, పాండు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వసుంధర నగర్ లో ఘనంగా వినాయక పూజలు



**తిరుపతి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** పద్మజ ఇంట పార్వతీ పుత్రుడు గణనాధుడుకి ఘనంగా పూజలు నిర్వహించారు. తిరుచానూరు వసుంధర నగర్ లోని ఎస్.వి.టి అపార్ట్ మెంట్ లో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నాయకులు బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం తన మిత్రబృందంతో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పేరూరు రెడ్డమ్మ కోలాట బృందం కోలాట భజనలతో భక్తి పాటలతో, మిమిక్రీ ఆర్టిస్టులు జంబోలహరి మరియు రచయిత గాయకులు రెడ్డప్ప జై భక్తి పాటలు, తేజశ్రీ భరతనాట్యం నుంచి ప్రదర్శన పూజా కార్యక్రమానికి చేసిన భక్తులను అల్లరింపజేశారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి గణేష్ నిమజ్జనంకు విగ్రహాన్ని తరలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిసి నాయకులు జగన్నాథం మిత్రబృందం కొండా రామారావు ఆర్టిస్ట్ చంద్రబాబు కృష్ణమూర్తి, సురేష్, కుటుంబ సభ్యులు హేమావతి తేజశ్రీ ,ధరణి, స్థానికులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కపై బిఆర్ఎస్ దిగజారుడు విమర్శలు

### మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంనాయక్

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆదివారం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య గిరిజన నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ విచ్చేసి మాట్లాడుతూ మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని కోట్లు కేటాయించిందో గోవింద నాయక్ చెప్పాలని, అమాయకులైన తండా వాసులతో ఆయన తన రాజకీయ లబ్ధి కోసం అసత్య ప్రచారాలు చేయించడం దుర్మార్గమని, కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు



చేయొద్దని కావాలంటే పేద ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అంతే కానీ, ఒక పక్క వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే, ప్రజలకు అందుబాటులో ఉండి ఆదుకోవాల్సింది పోయి, మంత్రి సీతక్కపై అసత్య ఆరోపణలు చేయిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూడడం సరికాదని సీతారాం నాయక్ అన్నారు. సీతక్క మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నెలలోపే 30 కోట్లతో ములుగు జిల్లాలో అంతర్గత రోడ్లు నిర్మించిందని, అలాగే ఇంకా నాలుగు వందల కోట్ల నిధులు ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేయాలని అధిష్టానాన్ని కోరిందని తెలిపారు. అంతేకాకుండా ఫిబ్రవరిలో జరిగిన శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర కోసం 75 కోట్ల పైచిలుకు రూపాయలు వెచ్చించి జాతరను ఒంటిచేత్తో విజయవంతం చేసిందని తెలిపారు. అలాంటి మహిళా మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి గోవింద్ నాయక్ కు లేదని, ఆమెపై గాని, కాంగ్రెస్ పార్టీ పై గాని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, ఈక జగ్గారావు, ఈక రాంబాబు, ఈక నేతాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.



నూతనంగా నియమితులైన తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి.

*–బాలాపూర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):*

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**మేడిపల్లి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా మంగళవారం 33/11 పీర్జాదిగూడ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11 కేవీ చెన్నారెడ్డి తోట ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 11:30 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుంది. ప్రభావిత ప్రాంతాలు చెన్నారెడ్డి తోట కాలనీ, మానస నగర్, హరిహర సౌఖ్య, మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని పిర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి సాయం



**పాలకుర్తి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇటీవల దయ్యాలరామయ్యఅనారోగ్యంతో మరణించగా డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ సౌజన్యంతో గ్రామానికి చెందిన కోతి సుధాకర్ ఆ కుటుంబాన్ని సోమవారం పరామర్శించి 25 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో దయ్యాల దేవేందర్, దయ్యాల హరీష్,పెండ్యాల అశోక్, దయ్యాల బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు బంగారం వెండి ధనస్సు విరాళం

### ఎల్ఐజి ధత్త పీఠంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పూజలు





**రామచంద్రాపురం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రామచంద్రాపురం పట్టణం పరిధిలోని ఎల్ఐజిలో ఉన్న దత్తపీఠంలో అయోధ్య రామమందిరానికి పంపేందుకు బంగారు, వెండి లోహాలతో తయారు చేసిన ధనస్సు, భానాలకి ఆదివారం మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా శ్రీనివాస శాస్త్రీ 13 కిలోల వెండి, కిలో బంగారంతో దీనిని తయారు చేయించారు. ఈ సందర్భంగా దాతను ఎంపీ అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో మరోసారి రామరాజ్య స్థాపనకోసం కృషి జరుగుతోందన్నారు. ప్రజలు ఆయన నాయకత్వాన్ని బలపరిచి భారత్ ను విశ్వ గురువుగా మార్చే క్రమంలో తమవంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్, రాజశేఖర్ రెడ్డి అంజిబాబు నర్సింగ్ గౌడ్ రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకేరు బాధితులకు సెన్సేషనల్ కంపెనీ సాయం



**సిరోల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మానవసేవే మాధవసేవ సంకల్పంతో మేమున్నామంటూ సేవా భావంతో సహాయ సహకారాలు అందించిన ఫెర్టిలైజర్స్ కంపెనీ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలకు వరదలో సర్వం కోల్పోయిన ముంపు గ్రామ బాధిత కుటుంబ సభ్యులకు సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఆదివారం సీరోల్ మండలం దుబ్బగడ్డ తండ, మోదుగుగడ్డ తండా, వరద బాధితుల వివరాలు సేకరించి, స్వయంగా బాదితులకు సరుకులను అందచేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలకు వరదలో సర్వం కోల్పోయిన విజయవాడ, ఖమ్మం మహబూబాబాద్, జిల్లా ప్రజలకు సెన్సేషనల్ గ్రూప్ వారి యాజమాన్యం తల్లూరి సతీష్ బాబు సహాయంతో సుమారు 25 లక్షలతో వరదబాధితులకు సరుకులు బియ్యం అందచేస్తున్నామన్నారు. మాట్లాడే పెదవులకన్నా సాయం చేసే చేతులే గొప్ప అని సతీష్ బాబు విపత్తుల పరిస్థితిలో వరద బాధితులకు సహాయం చేయడం అనందంగా ఉందన్నారు.

## వేర్వేరు సంఘటనల్లో.. 40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** కడప జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి,ఆర్ ఎస్ ఐ లింగాధర్ లు శనివారం తెల్లవారు జామున కరకంబాడి అటవీ ప్రాంతంలోని తిరుపతి-కడప జాతీయ రహదారిలో ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వచ్చిన ఒక కారును తనిఖీ చేపట్టగా అందులోని ఇద్దరు వ్యక్తులు కారులో నుంచి దిగి పారిపోయారు. మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ టీమ్ పట్టుకో గలిగింది. వారు ఇద్దరు తమిళనాడులోని సేలం జిల్లాకు చెందిన వారు. వారిని అరెస్టు చేసి, కారులోని 12 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ ఎస్ ఐ పి. నరేష్ టీమ్ కడప జిల్లా వేంపల్లి వద్ద చక్రాయపేట వద్ద కూంబింగ్ చేస్తుండగా మాలాబీళ్లు వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా చుట్టుముట్టారు. అందరూ పారిపోగా ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతను కడప జిల్లా చక్రాయపేట మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడి ఉన్న 28 ఎర్రచందనం దుంగలు,



ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషను లో కేసులు నమోదు చేయగా సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆఫరేషన్లలో స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకేరు వరద బాధితులకు బిఆర్ఎస్ సాయం



### కాంగ్రెస్ ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

### మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**డోర్నకల్ద, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఆకేరు ప్రవాహానికి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ. సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సొంత ఖర్చుతో బిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర రావు నాయకత్వంలో వరద బాధితులకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. ఆదివారం డోర్నక ఉమ్మడి మండలంలోని ములకలపల్లి మోదుగుల గడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బగడ్డ తండాలో 170 మంది ఆకేరు వరద బాధిత కుటుంబాలకు 10 కిలోల బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఆకేరు వరద ప్రవాహానికి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సొంత ఖర్చులతో బాధితులకు సహాయం అందజేయడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులకు రైతులకు అధికారులతో సర్వే నిర్వహించి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందజేయాలని అన్నారు. మాజీ ఎంపీ బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ డోర్నకల్ మండలం ములకలపల్లి దుబ్బగడ్డ తండా వరద బాధితులకు బిఆర్ఎస్ పార్టీ తరఫున హరీష్ రావు సొంత ఖర్చులతో బియ్యం నిత్య సరుకులు అందజేయడం జరిగిందన్నారు. వరదలో సర్వం కోల్పోయిన కుటుంబాలు చాలా బాధలో ఉన్నారు. తక్షణ చర్యగా ప్రభుత్వం బాధితులను ఆదుకొని సహాయం చేయాలని అధికారులతో సర్వే నిర్వహించి వరి పత్తి వరదకు కొట్టుక పోవటంతో రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నంజ్యల మధుసూదన్ చే రెడ్డి బిక్షం రెడ్డి మ న్యూప్యాట్ని మాజీ ఎంపిటిసి విజయపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ అంగోత్ మోహన్ వెంకటయ్య. సిరికొండ బాబు రేపాకుల కృష్ణ. సామినేని సతీష్ మాజీ సర్పంచ్ తోడేటి వెంకటేశ్వర్లు. లాలయ్య నాగేశ్వరరావు

## విజయవాడలో తిరుపతి పారిశుద్ధ్య సిబ్బంది సేవలు



### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. విజయవాడను వరద ముంచెత్తిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు బుధవారం రాత్రి కమిషనర్ ఆధ్వర్యంలో 80 మంది పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్, హెల్త్ అధికారులు విజయవాడకు వెళ్లారు. విజయవాడ 15 డివిజన్ లోని రామలింగేశ్వర్ కట్ట, రంజిత్ భార్గవ్ రోడ్, గాంధీ కాలనీ, ఈనాడు కాలనీ, శివశంకర్ రోడ్ తదితర ప్రాంతాల్లో గురువారం తెల్లావారుజామునుండే సహాయక చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయం నుండి కాలువల్లో పేరుకుపోయిన బురద,చెత్త తొలగింపు, ఎక్కడికక్కడ ఆగిపోయిన వర్షపు నీటిని తొలగిస్తున్నారు. అంటువ్యాదులు ప్రబలకుండా అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి, ఫాగింగ్ చేయిస్తున్నారు. శని,ఆదివారాల్లో జోరువర్షం కురుస్తున్నా సిబ్బంది పనులు చేశారు. అన్ని పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్ మౌర్య ఇంటింటికి వెళ్లి బాధితులకు కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇంటివద్దకే వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం పట్ల కమిషనర్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. వరదలతో బురదలో జీవిస్తున్న తమకు విముక్తి కల్పిస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంటువ్యాదులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషన్ మౌర్య నేతృత్వంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సహాయం చర్యల్లో మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్ వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు సంజయ్ కుమార్, మహేష్, రాజు, నరేంద్ర, రవీంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి అవిఘ్నంగా కొనసాగాలని మాజీ మంత్రి పలమనేరు శాసన సభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా పెద్దపంజాణి మండలంలోని కొత్త వీరప్పల్లి వారి స్వగ్రామం కెలవాతిలో జరిగిన వినాయక చవితి వేడుకలలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు తన స్వాగతం తెలియజేశారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని స్వామివారిని వేడుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుభీక్షంగా ఉండాలని, వరదలు కరువు కాటకాలు లేని భవిష్యత్తును ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆయన కోరుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులతో పాటు పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**భువనగిరి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా యూత్ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## టిపిసిసి అధ్యక్షుని ఎన్నిక పట్ల హర్షం

### బీసీ రిజర్వేషన్ సాధన సమితి



**మోత్కూరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గా నిజామాబాద్ జిల్లాకు చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గత 38 సం.రాలుగా విద్యార్థి విభాగం నుండి యువజన కాంగ్రెస్, ఎమ్మెల్సీ గా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం శుభపరిణామన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు గా మహేష్ కుమార్ నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కుమార్ ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత,స్థానిక నాయకులు గంజి రాములు,లింగాల సతీశ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మోత్కూర్ కాంగ్రెస్ నేతల సాయం



**మోత్కూరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా కేషవపురం మండలం రాకాసి తండా గ్రామం పూర్తిగా వరదల్లో కొట్టుకుపోగా అక్కడి ప్రజానీకం తినడానికి తిండి లేక ఉండడానికి గూడు సరిగా లేక నిరుత్సాహ స్థితిలో ఉన్న ఎంతో మందికి ఆశ్రయాన్ని కల్పించిన ఉమ్మడి నల్గొండ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, ఆగమాటి రాంరెడ్డి,ఎదుళ్ల సుధీర్ రెడ్డి, బిట్ల బాబు,ఎడమ నర్సిరెడ్డి రోజుకు రెండుసార్లు భోజన వసతిని మూడు రోజులుగా కల్పించారు. ఖమ్మం వరద బాధిత ఎన్నో కుటుంబాలను అందుకొని భోజన, గృహా వసతి కల్పించారు.

## ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** కులమతాలకతీతంగా అన్ని పండుగలను ప్రతి ఒక్కరు సామరస్యంతో జరుపుకుని సమైక్యతను చాటాలని ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో స్వామి వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా అబ్బాసాని యాదగిరి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం సంతోషకరమైన విషయమని, ఆయన కుటుంబ సభ్యులు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. న్యూ బాలాజీ నగర్ అసోసియేషన్ వినాయక వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బర్ల శశికళ దేవేందర్, కడుపోల్ల మల్లేష్, జహంగీర్, రవీందర్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాధాకృష్ణ, శ్రీ న్యూ బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సబ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి లక్ష సాయం



**నారాయణపేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మాగనూరు మండలం విలేఖరి వెంకటపతి భార్య బ్యాగరి లక్ష్మికి హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సంక్షేమం కార్యక్రమంలో లక్ష ఆర్థిక సహాయం చెక్కు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ నగర్ లో అన్న ప్రసాద వితరణ

### హాజరైన కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్



**నాగారం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధి 14వ వార్డులోనీ రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అన్న దాత కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ నగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి హాజరై గణనాథుడికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించినారు. అంతరం స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అన్నదానం చేశారు. ఈ రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు రామకృష్ణ, కాలనీ అసోసియేషన్ సభ్యులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకునికి పూజలు



**కోరుట్ల, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్నేశ్వరుని అందంగా అలంకరించి మంటపం ప్రత్యేకంగా బంతిపూలతో అలంకరించిన అనంతరం పుణ్యాహవాచనం,నవగ్రహ పూజ,గౌరీ పూజ వైభవంగా నిర్వహించామని మన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కట్కం గణేష్,నీలి అనిల్,మన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు లింగ ఉదయ్ కుమార్,కొండ్లెపు అర్జున్,మన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సైదు గంగాధర్,శోభన్ రావు, వనతడుపుల నాగరాజు,బాలే అజయ్,కత్తిరాజ్ శంకర్,గుడిసే కోటేష్,దయ మదన్,కోడూరి ప్రేమ్ కుమార్,వన తడుపుల సంజీవ్,వెంకట్ రెడ్డి భార్గవ్,చంద్రకంటి శ్రీధర్,తుమ్మల శేఖర్,బచ్చు వంశీ,సంగ మహేష్, కట్టేకోల సురేష్,చింతోజీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

- తెలంగాణ కాంగ్రెస్ సారథిని కలిసిన ఘట్కేసర్ నేతలు
- టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీ ప్రతిష్టతను మరింత పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని టీపీసీసీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన శాసనమండలి సభ్యులు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లతో పాటు పలువురు నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేటర్ పప్పుల అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు బండ్లగూడెం నాగేష్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల గోవర్ధన్ గౌడ్, ఏదులాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బింగి రాజేందర్ గౌడ్, ఘట్ కేసర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు మంచాల సుధాకర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ శ్రవణ్ కుమార్, నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, గుర్జకుంట నర్సింహా, బత్తుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ ప్రభాకర్

**పలమనేరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు వి.కోటలోని వివిధ నిమజ్జన ప్రదేశాలను పలమనేరు డి.ఎస్పీ ప్రభాకర్, ఇతర పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి నిమజ్జన ప్రాంతంలో సరైన ఏర్పాట్లు చేయడం అత్యవసరం, అని నిమజ్జనం జరుగు ప్రదేశంలో పరిస్థితులను దగ్గరగా పరిశీలించిన ఎస్పీ అధికారులకు సూచనలు చేసారు. ప్రజల భద్రతే లక్ష్యంగా భక్తుల రక్షణ, భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. నిమజ్జన సమయంలో జరిగే అనేక ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, భద్రతా చర్యలను మరింతగా కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, రక్షణ ఏర్పాట్లు, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రతి నిమజ్జన స్థలంలో భద్రతా ఏర్పాట్లు, పోలీసు



బందోబస్తు, అత్యవసర సేవలకు సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలను గమనించి, సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని, భక్తులు స్వేచ్ఛగా సురక్షితంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలనే దిశగా పనిచేయాలని తెలిపారు. ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసే విధంగా పర్యవేక్షణ చేశారు. నిమజ్జనాలు శాంతియుతంగా పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. నిమజ్జనాలలో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సురక్షిత వినాయక నిమజ్జనంకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ పరిశీలనలో పలమనేరు డి.ఎస్పీ, ప్రభాకర్, వి.కోట ఇన్స్పెక్టర్, సోమశేఖర్ రెడ్డి, ఎస్.బి.ఇన్స్పెక్టర్ భాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 27న... ఉద్యమకారుల ఆవిర్భావ దినోత్సవం



### మంత్రి పొన్నంను కలిసి ఆహ్వానించిన ఉద్యమకారులు

**భువనగిరి, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది అలాగే ఈనెల 27న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరిగే ఉద్యమకారుల ఆరవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉన్నందున మంత్రిని రావాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తప్పకుండా కార్యక్రమానికి వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్,రాష్ట్ర నాయకురాలు, జానకి రెడ్డి,మారగోని శ్రీనివాస్ గౌడ్, శీలం స్వామి, బత్తిని రవి, గంధమల్ల మల్లమ్మ, నర్సిమ, మంటి రమేష్, కదిరేణి స్వామి, గంగాధరి సత్తయ్య, పబ్బు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కౌన్సిలర్ బాలగోని



**పోచారం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పోచారం మున్సిపల్ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, తాగునీటి సమస్యపై చర్యలు చేపట్టాలని బాలగోని వెంకటేష్ గౌడ్ కోరారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# సిపిఐ నేత మంగళగిరి లీలావతి మృతి

### నివాళులర్పించిన సిపిఐ నాయుకులు బెజవాడ రవిబాబు, ఊట్ల కొండలరావు

**మధిర, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** సిపిఐ మధిర పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనం భార్య మంగళగిరి లీలావతి (63)ఆదివారం తెల్లవారుజామున హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందారు. లీలావతి కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. లీలావతి మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా హైదరాబాద్ నుంచి మధిర పట్టణంలో సిద్ధారెడ్డి బజార్లో తన నివాసానికి తరలించారు. మంగళగిరి లీలావతి మృతి చెందారని తెలిసి సిపిఐ జిల్లా కార్యవర్గ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు లీలావతి పార్థివదేహాన్ని సందర్శించి పార్థివ దేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంగళగిరి లీలావతి చివరి వరకూ భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమానికి సహకరించారని ఆమె మృతి బాధాకరమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంగళగిరి లీలావతి మృతికి సంతాపం కుటుంబానికి సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన



వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చావా మురళీకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు ఊట్ల కామేశ్వరరావు, సిపిఐ మడపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు,రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## జనప్రియలో ఘనంగా చవితి వేడుకలు

### పూజలు నిర్వహించిన ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ నాగరాజు



**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** రామంతపురంలోని జనప్రియ అపార్ట్మెంట్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత 25 సంవత్సరాలుగా నుంచి ఈ పండుగను భక్తి శ్రద్ధ లతో జరుపు కుంటున్నారు. కుల మతాలకు అతీతంగా వినాయక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ అలీ, కార్య దర్శి భాస్కర్, మద్రి ప్రమోద్,ఆర్. దేవేందర్, శ్రీ కైలాష్, ఎం.నాగరాజు, బి.నరసింహ రావు,జె. నాగరాజు, ఎం.సుధాకర్ విజయవంతంగా పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని ఓపెన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ జి.నాగరాజు విరాళంగా అందజేశారు.

# ఆటో డ్రైవర్లకు చేయూతనిస్తాను

### బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్

**రామడుగు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఆటో డ్రైవర్లకు తన వంతు చేయూతనిస్తానని రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ అన్నారు. రామడుగు మండల కేంద్రంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీరామాంజనేయ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యవర్గాన్ని ఆదివారం రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గా ప్రయాణాన్ని మొదలుపెట్టి పది సంవత్సరాలు ఆటో డ్రైవర్ గా కొనసాగి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యానని తెలిపారు. నా రాజకీయ జీవితం కూడా ఆటో యూనియన్ నుండే మొదలైందని ఆటో యూనియన్ సమస్యల కోసం అహర్నిశలు పోరాడుతానని తెలిపారు. గత కొద్ది సంవత్సరాల నుండి యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఓ బడా రాజకీయ నాయకున్ని ఎన్నుకున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారం అందించలేదని, ప్రస్తుతం నన్ను గుర్తించి యూనియన్ గౌరవాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు మైసమ్మ గుడి నిర్మాణం కోసం నూతన బ్రిడ్జి దగ్గర స్థలం తీసుకొని, సొంత ఖర్చుతో గుడి



కట్టిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమైన తన సహాయ సహకారం ఉంటాయని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉప సర్పంచ్ వడ్లూరి రాజేందర్, ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గేర రాజు, జట్టుపల్లి వీరయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కర్ణ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చందా అనిల్ కోశాధికారి అనుపురం మల్లేశం, ముఖ్య సలహాదారులు ఉత్తంకుమార్, పెసర కనకరాజు, మామిడి కుమార్, ప్రధాన కార్యదర్శి చంటి వెంకటేష్, రైటర్ చంటి బాబు, సహాయ కార్యదర్శి మామిడి శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వేముల రాజేశం, ఉత్తం మల్లేశం, రాగం కనకయ్య, మాదం అనిల్, బోలమల్ల రవి, మొగులూరు రాజు, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాక గ్రామానికి వీధిలైట్లు



**వలిగొండ, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి చొరవతో, బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కే ఆర్ సురేష్ రెడ్డి నిధులతో గ్రామంలోని స్తంభాలకు 120 విధి లైట్లు ఇప్పించడం జరిగింది. సహకరించిన కిరణ్ కుమార్ రెడ్డికి, టిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి గ్రామంలోని స్తంభాలకు లైట్లు ఇప్పించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాక్సిన్ బూస్టర్ శిబిరం ప్రారంభం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** క్యాన్సర్ నియంత్రణకు చైతన్య స్రవంతి సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 37వ వార్డు సచివాలయం గ్రౌండ్ ఫ్లోర్లో చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం నిర్వహించింది. హ్యూమన్ పాపిలోమా వైరస్ నియంత్రణ క్యాన్సర్ వ్యాక్సిన్ బూస్టర్ శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి నివారణకు చైతన్య స్రవంతి ముందుకు రావడం పై హర్షం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో...

### అత్యవసర మైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను రాష్ట్ర వ్యవశాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వైద్య, రెవెన్యూ, పోలీసుశాఖలతో పాటు ఇతర శాఖలు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రధానంగా మత్స్యకారులు వేటకు వేళ్లరాదని తెలిపారు. ఎక్కడ కూడా ప్రాణ ఆస్థి నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమున్న చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలకు బయటకు రాకుండా ఉండాలని కోరారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు రేపు రాత్రికి ఒడిశాలోని పూరి. పశ్చిమ బెంగాల్ లో దిఘా మధ్య తీరం దాటుతుటుందని ఈ నేపథ్యంలో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ అందుబాటు లో ఉంచామని తెలిపారు. అత్యవసరమైన వారు సంప్రదించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఎప్పటి కప్పుడు చరవాణిలో మాట్లాడి జిల్లా పరిస్థితులు అడిగి తెలుసుకుంటున్నారు.

## శ్రీవారి దర్శనానికి మెట్లు ఎక్కిన మల్లన్న



**మేడ్చల్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లారు. ఆదివారం తిరుమల లోని మెట్ల మార్గాన్ని నడకదారి గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి పయనం అయ్యారు. మల్లారెడ్డి వెంట మేడ్చల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రణతి, మేడ్చల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## అంధులకు ఆశాజ్యోతి నేత్రదానం



**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** అంధులకు ఆశాజ్యోతి నేత్రదాన కార్యక్రమం అని ప్రజా చైతన్య కళా సమితి అధ్యక్షులు యు.గణపతి అన్నారు. ఆదివారం శ్రీ ప్రజా చైతన్య కళా సమితి భవనం వద్ద జాతీయ 39 వ జాతీయ నేత్రదానం పక్షోత్సవాల ముగింపు సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళా సమితి అధ్యక్షులు యు.గణపతి రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేత్రదాన అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని, మరణానంతరమే నేత్రదానమని తెలిపారు.కళా సమితి ఆధ్వర్యంలో ఇప్పటికి టెక్కలి పరిసర గ్రామాల నుండి 50 మందితో నేత్రదానాలు చేయించి,100 మంది అంధుల కళ్ళల్లో వెలుగులు నింపడం ఓ మైలురాయని సభలో ప్రకటించారు.ముఖ్య అతిథిగా అతిథిగా సారవకోట నేత్ర వైద్యసహాయకులుబి.జే.ఎస్ ప్రసాదరావు, మాట్లాడుతూ నేత్రదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలు అధిగమించే విధానాలు,సాంకేతిక అంశాలు వివరించారు.జిల్లా రెడ్ క్రాస్‌వారికితెలియజేసినప్పుడు,వారునేత్రసేకరణచేసి విశాఖపట్నం లోని మోహిసిన్ ఐ బ్యాంకు ద్వారా కార్నియా అవసరమైన వారి కంటికి అమర్చి కళ్ళల్లో వెలుగులు నింపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి చిట్టన్న,తూట భాస్కరరావు, చిలుకు కృష్ణారావు,ఆర్.వి.రమణ మూర్తి,జీ.మోహన్ రావు,డి.పాపారావు, ఎస్.లక్ష్మీనారాయణ,ఎం.జగన్నాథరావు,బి శేషగిరి పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల తీవ్రత దృష్ట్యా (సోమవారం) స్కూళ్లకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలకు సెలవు ఇవ్వాలని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. సెలవు అంశాన్ని స్కూల్ కమిటీలు ద్వారా, ఆయా వాట్సాప్ ల ద్వారా సమాచారం చేరవేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల భద్రతకు ఏమాత్రం భంగం కలగని రీతిలో, ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పక పాటించాలని అన్నారు. రెసిడెన్షియల్ వసతి గల పాఠశాలలు ఆహార సరుకులైన బంగాళాదుంపలు, కూరగాయలు, పప్పులు, గుడ్లు మొదలైనవి సరఫరాదారుల ద్వారా సేకరించుకొని ఉంచుకోవాలని కోరారు. వసతి గృహాల్లో ఆశ్రయం పొందిన విద్యార్థులు ఎవరూ సంస్థ నుండి బయటకు వెళ్ళడానికి అనుమతి ఇవ్వరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.పోలీసు, రెవెన్యూ శాఖ వారు వసతి కోసం పాఠశాలలను అడిగినప్పుడు వెంటనే ఇవ్వాలని కోరారు.

# శ్రీవారి లడ్డూలలో ఉద్దానం జీడి పప్పు

- నెరవేరిన దశాబ్దాల కల
- తొలిసారి బిడ్ దక్కించుకున్న వ్యాపారి
- రోజుకు మూడు టన్నుల సరఫరాకు ఒప్పందం





**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో ఉన్న పలాస జీడిపప్పుకు అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది.అటువంటి జీడి పప్పుకు తిరుమల తిరుపతి దేవస్థానంలో అమలవుతున్న లడ్డూ ప్రసాదంలో జీడిపప్పుకు స్థానం దక్కింది. జీడీ వ్యాపార సంఘాలు పలు దఫాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ టిటిడి నిబంధనలు మాయాజాలంతో ఆ అవకాశాన్ని దక్కించుకోలేకపోయింది. ఎట్టకేలకు టిటిడి లడ్డులో యాత్రికులకు అందనుంది. హేమాహేమీలు సైతం పక్కనపెట్టి పలాసకు చెందిన ఓ సాధారణ జీడి పరిశ్రమతో అంచలంచెలుగా ఎదిగిన కోరాడ సంతోష్‌కు ప్రసాదం టెండర్లను దక్కించుకోవడంతో జీడీ పరిశ్రమదారులు, ఉద్దానం వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాల్లోకి వెళ్తే యిలా ఉన్నాయి. ఇప్పటి వరకు అంతర్జాతీయ ఖ్యాతి స్థాయిలో పలాస ఉద్దానం జీడిపప్పుగా నోరూరుంచేది.ఇప్పుడు టిటిడి ప్రసాదం లడ్డు రూపంలో యాత్రికుల చెంతకి చేరనుంది. సింహాచలం దేవస్థానంలో పులిహోరకు,అన్నవరంలో పొంగలికి ప్రత్యేకం. అదేవిధంగా జాతీయ స్థాయిలో తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యం,ప్రాముఖ్యత ఉంది. టిటిడి లడ్డు రుచి, సువాసనలో ఆ ప్రత్యేకతే వేరు.ఈ లడ్డూ తయారీకి వినియోగించే వస్తువుల్లో జీడిపప్పు కూడా ప్రధాన భూమిక పోషిస్తోంది. ఇకపై ఈ లడ్డూలో ఉద్దానం ప్రాంతానికి చెందిన పలాస జీడిపప్పునకు స్థానం దక్కింది. పలాసకు చెందిన వ్యాపారి కోరాడ సంతోష్ టిటిడికి జీడిపప్పు సరఫరా చేసే టెండర్లు దక్కించుకున్నారు. మూడు రోజుల కిందట గ్లోబల్ విధానం ద్వారా టెండర్లు పిలిచారు.కర్నాటక, తమిళనాడు,కేరళ రాష్ట్రాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు పోటీ పడ్డారు. దేశవ్యాప్తంగా 3 వేలకు పైగా జీడి పరిశ్రమలు ఉండగా, అనూహ్యంగా పలాస వ్యాపారికి ఈ అవకాశం దక్కడం హర్షణీయం. తిరుపతి బాలాజీ లడ్డూల తయారీకి రోజూ 3 టన్నుల జీడి పప్పు అవసరం.ప్రస్తుతం జెహెచ్ (బద్ద) రకం జీడిపప్పు సరఫరా చేయాలని టిటిడి నుంచి ఆదేశాలు వచ్చాయి.ఈ మేరకు ఆ రకం పప్పు సరఫరా చేసేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు.టిటిడి ప్రసాదంగా ఉద్దానం పలాస జీడిపప్పు వెళ్తుండడంతో దానికి అనుగుణంగా శుభ్రత, నాణ్యత,శుచితో తయారు చేస్తున్నారు.మొత్తం 300 మంది కార్మికులు రెండు రోజుల నుంచి జెహెచ్ రకం జీడిపప్పు తయారు చేస్తూ,కిలో,రెండు, ఐదు,పది కిలోలు చొప్పున ప్యాకింగ్ చేస్తున్నారు. నెలకు సరిపడా జీడిపప్పును వారం రోజుల్లో పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.టిటిడి లడ్డూ ప్రసాదానికి పలాస ఉద్దానం జీడిపప్పు వెళ్తుండడంపై అటు వ్యాపార వర్గాల నుంచి,ఇటు ఉద్దానం జీడి రైతాంగం నుంచి నూతన ఉత్తేజం కనిపిస్తుంది. ఇప్పటివరకు టిటిడికి కేరళ, కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి గుత్త పద్ధతిలో జీడీ పప్పుని సేకరించేవారు. మొదట నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానమే కొనుగోలు చేసేది.అనంతరం పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో గ్లోబల్ టెండర్ల ద్వారా సేకరిస్తున్నారు.జీడిపప్పు తయారీలో ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా ఐదో స్థానంలో ఉంది.పెనం మీద జీడీ పిక్కలు కాల్చి పప్పు తయారీ చేసిన విధానం నుంచి ప్రస్తుతం ఆధునిక పద్ధతుల్లో జీడిపప్పును తయారీ విధానంలోకి వచ్చిన పరిస్థితులు ఎప్పటికీ మరువలేని చరిత్ర. పిసిఎంఎ అధ్యక్షులుగా పనిచేసిన మల్లా నూకరాజు సమయంలో పలాస జీడీ వ్యాపారులకు టిటిడి అవకాశం కల్పించింది. లడ్డూ ప్రసాదం తయారీకి జీడీ పప్పుని సరఫరా చేసేందుకు అవకాశం కల్పించారు. కొద్ది రోజులు నాణ్యతతో కూడిన జీడిపప్పు సరఫరా చేసినప్పటికీ, తరువాత కాలంలో కొద్దిమంది వ్యాపారులు క్వాలిటీ లేని జీడిపప్పును టిటిడికి పంపించడంతో పాటు, ప్రసాదానికి అవసరమైన ఆ స్థాయిలో సరఫరా చేయలేకపోవడంతో పలాస జీడిపప్పును టిటిడి పక్కన పెట్టింది. కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడి జీడిపప్పు సరఫరా టెండర్లు దక్కించుకున్నాయి. అప్పటి నుంచీ ఆంధ్రా జీడిపప్పు విదేశాలకు విక్రయాలకు తప్ప స్వదేశంలో ఉన్న ప్రధాన ఆలయ ప్రసాదాలకు నోచుకోలేదు. ఎట్టకేలకు పలాస జీడిపప్పు చాలా ఏళ్ల తరువాత టిటిడి లడ్డూలో ప్రధాన భూమిక పోషించనుండ డంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఆనందంగా ఉంది తిరుపతి లడ్డూకు జీడి పప్పు తరలించే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. లాభాపేక్ష లేకుండా టిటిడికి అందించాలని భావిస్తున్నానని ఎస్-ఎస్ఎస్ ఇంటర్నేషనల్ ఆగ్రో చైర్మన్ కె.సంతోష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

## అయ్యవారిపల్లి, భీమారం గ్రామాల మధ్య.. నక్ష బాటకు మరమ్మతులు

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయంతో ముండ్ల చెట్ల తొలగింపు



షాద్ నగర్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్): ఇరు గ్రామాల మధ్య మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలనే సదుద్దేశంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను చదును చేసి ఇరు గ్రామాల ప్రజల మెప్పును పొందారు. ఫరూఖ్ నగర్ మండలం అయ్యవారిపల్లి, భీమారం గ్రామాల మధ్య చెరువు మీదుగా ఉన్న నక్ష బాటను ఆదివారం నాడు జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను,ముళ్ళ పొదలను తొలగించి, నల్ల మట్టిని వేసి చదును చేసి వాహనాల రాకపోకలకు అనువుగా బాటను బాగు చేశారు. అధికారంలో లేనప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే మంచి ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను బాగు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని ఇరు గ్రామాల ప్రజలు వారి పనితీరును కొనియాడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని, ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల సమస్యను గుర్తించి రోడ్డును బాగు చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెండు గ్రామాల ప్రజలు రోడ్డును బాగు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని గ్రామస్తులు అభినందించారు.

## సుస్థిర అభివృద్ధి పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

### అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను సందర్శించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు పాటు పడాలి అని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో గతంలో 59 లక్షల రూపాయలతో అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను అభివృద్ధి పరిచిన పార్కును ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చిల్డ్రన్స్ పార్క్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ ఒక కిలోమీటర్ పొడువున కాలినడకన నడ్చి వాకింగ్ ట్రాక్ పై నడిచే వాళ్లకి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఇట్టి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు కు 59 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని కానీ సరైన మెయింటెనెన్స్ లేక అవి శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. అధికారులు తప్పకుండా ఎప్పటికప్పుడు దీన్ని మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అంతేకాకుండా చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ లో ఫిట్నెస్ మైంటైన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇక్కడికి విచ్చేస్తున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ అబ్జల్, పల్లపు శంకర్, కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, నాయకులు జనార్ధన్, అర్జున్, మన్నన్, హుస్సేన్, బర్కత్ అలీ, అబ్బాస్, సోషల్ మీడియా కన్వీనర్లు వాసు బాబు, సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ దర్శకత్వంలో... నాగారంలో అక్రమ నిర్మాణాలు






**కీసరం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** అక్రమ నిర్మాణాలపై న కొరడా ఝులిపిస్తామని ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారే తప్ప నాగారం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అమలు జరపడంలో పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శలు. ఇక వివరాల్లోకి వెళ్తే, మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు ఆర్ టి సి కాలనీ, హనుమాన్ దేవాలయం పక్కన బడా నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలకు అంతులేకుండా జరుగుతున్నా నాగారం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన తూతూ మంత్రంగానే నోటీసులు జారీ చేస్తూ యజమానుల ద్వారా అందినకాడికి దండుకుంటున్నారని ప్రచారం జరుగుతుంది. అక్రమ నిర్మాణాల పనులు చేసుకొనుటకు అనుమతులు ఇస్తూ అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తున్న నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహారంపై అధికారులు అందినకాడికి దండుకోవడమే విధిగా వారి విధులకు విరుద్ధంగా వ్యవరించడం ఎంతవరకు సమంజసం. నాగారం నుంచి రాంపల్లి మెయిన్ రోడ్డు పక్కన అక్రమ నిర్మాణం జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాల గురించి గతంలో ఎన్నో సార్లు మున్సిపల్ అధికారి దృష్టికి తీసుకువచ్చిన ఫలితం శూన్యం. ఈ అక్రమ నిర్మాణదారుడి దుర్బుద్ధికి నాగారం మున్సిపల్ కమిషనర్ వత్తాసుపలుకుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈలాంటి నిర్మాణాలు ఇలాగే కొనసాగితే ఇదే మున్సిపల్ పరిధిలో ఎన్నో అక్రమ నిర్మాణం జరుపుతూ లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి గండికొడుతున్న నాయకులు, అధికారులు చర్యలు తీసుకోక పోవడంపై స్థానికులు అనుమానం వ్యక్తపరిచారు. ఇంత పెద్ద అక్రమ షెడ్ల, నిర్మాణాలు జరిగినా అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తైన చూడక పోవడం విడ్డూరం. నాగారం పరిధిలోని అక్రమ షెడ్ల నిర్మాణాలపై తక్షణమే సంబంధిత అధికారులు, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

## వంశధార ఉధృతిని పరిశీలించిన నేతలు

### నది పరివాహక, లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి



**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** వంశధార నదిలో వరద ఉధృతి పెరుగుతుందని, మరింత వరద పెరిగే అవకాశం ఉన్నందున నది పరివాహక, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ పాతపట్నం, హిరమండలం నాయకులు కోరారు. నది పరివాహక ప్రాంతంలో గల ప్రజలకు, పశువులను సురక్షిత ప్రాంతంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అంత గ్రామాల్లో ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి, ప్రజలంతా సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా, అధికారులు ముందోస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యకర్తలు నిత్యం పరిస్థితిలను తెలుసుకొని ప్రజలకు అండగా ఉండాలని,అవసరమైన వాళ్ళు క్యాంపు కార్యాలయంలో వున్న 6303045925, 9063970079, 8008717570, 8985808888, 9866107476, 9502514547 నంబర్స్ కి కాల్ చెయ్యగలరని కోరారు. పరిశీలించిన వారిలో తహసీల్దార్,డిప్యూటీ తహసీల్దార్,గొట్టా బ్యారేజి అధికారులు, హిరమండలం, పాతపట్నం, మండల అధ్యక్షులు ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత రమా గౌడ్ దంపతులు హైదరాబాదులోని వారి స్వగృహంలో గణేష్ నవరాత్రుల లో భాగంగా గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.

–ఇల్లందు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):

## 190 వారాలకు చేరిన అన్నదానం

### సంగెం చారిటబుల్ ట్రస్ట్ కు అవార్డుల ప్రధానం





**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఆదిలాబాద్ జిల్లాలో నిరంతరంగా సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదానం కార్యక్రమం 190 వారాలకు చేరుకుంది. ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లో అన్నదానం చేస్తున్న ఈ కార్యక్రమం పట్టణంలో రైల్వే స్టేషన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు మహేందర్ రెడ్డి, సుధీర్ కుమార్ సంగెం, సలీమ్, సుభాష్, రాజయ్య, అంబయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. కాగా రవీంద్రభారతి వేదికగా సుధీర్ కుమార్ సంగెంకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి పురస్కారం ప్రధానం చేశారు. సామాన్య ప్రజానీకానికి సంగెం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవచేస్తున్న న్యాయవాది సుధీర్ కుమార్ సంగెంకు సంఖ్య శాస్త్రం జ్యోతిష్యులు శర్మ బిసీ కమిషన్ మాజీ చైర్మన్ వాకులా భరణం కృష్ణ మోహన్,సత్య సంగీత ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఓంకార్ రాజు, సినీ తారలు పూజిత, రాజ్యలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణ పై అవగాహన

### ప్రతి లక్ష మందిలో 12 మంది ఆత్మహత్య చేసుకుని మరణిస్తున్నారు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఈనెల 10వ తేదిన ప్రపంచ ఆత్మహత్య నిరోధక దినం సందర్భంగా ఆదివారం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పిఏసి ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు అధ్యక్షతన సెమినార్ జరిగింది. ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఎన్ ఎన్. రాజు మాట్లాడారు. ప్రతి లక్ష మందిలో 12 మంది ఆత్మహత్య చేసుకుని మరణిస్తున్నారన్నారు ఆత్మహత్యకు పాల్పడే యువతను గుర్తించే అవకాశం కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు.

## మాదిగాపురంలో జనసేన జండా ఆవిష్కరణ





**శ్రీకాకుళం, సెప్టెంబరు 8 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం మాదిగాపురం గ్రామంలో జనసేనా పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఆదివారం నందిగాం మండలం ఆనందపురం పంచాయతీ మాదిగాపురంలో జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా పిసిని చంద్రమోహన్, టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ కణితి కిరణ్, నందిగాం మండలం అధ్యక్షులు తాడేలా చిరంజీవి అధ్యక్షతన జనసేన పార్టీ జండ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగపురంలో యువత జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు షణ్ముఖరావు,పల్లి కోటేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గం నాయకులు పసుపురెడ్డి సోమేశ్వరరావు, కుమారస్వామి గవరయ్య త్రివిని రావు,యువత,గ్రామ పెద్దలు, మండలం నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కాటసాని అక్రమ నిర్మాణాలపై కొరడా

### పెద్ద చెరువులో అక్రమ నిర్మాణాల తొలగింపు

### అమీన్ పూర్‌లో హైడ్రా కూల్చివేతలు





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ఆదివారం హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. చెరువులు, కుంటలు అన్యాక్రాంతం చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. అమీన్ పూర్ మునిసిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో నిర్మించిన నిర్మాణాలను హైడ్రా అధికారులు రెవెన్యూ, మునిసిపాలిటీ అధికారుల సమన్వయంతో పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రాధా, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలోని వాణి నగర్, హెచ్ఎంటి కాలనీ సర్వే నంబర్ 322,323,324,329 లలో ఆక్రమించిన ఎఫ్టిఎల్, బఫర్ జోన్లల్లో హైడ్రా అధికారులు బుల్డోజర్లతో నిర్మాణాలను ఏకకాలంలో నేలమట్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు.

## బాధితులను ఆదుకోవడంలో...

# ఖర్చుకు వెనకాడేది లేదు

- ఖమ్మం జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు కట్టలు తెగుతున్న చెరువులు
- భారీగా ముంపుకు గురైన పంట పొలాలు ఇండ్లు
- రెండు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో భట్టి పర్యటన





**ఖమ్మం, సెప్టెంబర్ 8(నిఘా న్యూస్):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం అవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం,మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు.వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.

## నిఘా ఎడిటర్ కుమారుడి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, సెప్టెంబర్ 9 (నిఘా న్యూస్):** నిఘా దినపత్రిక ఎడిటర్ చీకట్ల శ్రీనివాస్ కుమారుడు దేవాన్ష్ మొదటి జన్మదిన వేడుకలను కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన నిఘా దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్ కదారి బాలేశం, కరీంనగర్ రిపోర్టర్ సాయవేణి రామకృష్ణ, వివిధ పార్టీల నేతలు పాల్గొని మాస్టర్ దేవాన్ష్ ను ఆశీర్వదించారు.

## హుస్సేన్ సాగర్... వరదనీటి కాలువ కబ్జా

- హిమాయత్ నగర్‌లో కాలువ వెంట భారీగా ఆక్రమ నిర్మాణాలు
- ఆక్రమణలను కూల్చివేయాలని హైడ్రాకు విజ్ఞప్తి





**అంబర్‌పేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** హిమాయత్ నగర్ మండలం మీదుగా కొనసాగుతున్న హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువ పరివాహక ప్రాంతాల్లో వెలిసిన ఆక్రమ కట్టడాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చర్యలు తీసుకోవాలనే డిమాండ్ సర్వత్రా వెల్లువెత్తుతుంది. మండలంలోని అశోక్ నగర్ బ్రిడ్జ్, ఆదర్శ బస్తీ, దత్త నగర్, చిక్కడపల్లి, బాగ్ లింగంపల్లి బ్రిడ్జి, లంక, బర్కత్ పుర, ఫీవర్ హాస్పిటల్ బ్రిడ్జి, రత్న నగర్, శివానంద్ నగర్ తదితర ప్రాంతాల్లో హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువ వెంట ఆక్రమ నిర్మాణాలు జరిగాయి. కాల్వ వెంట మెకానిక్ షెడ్లు, సర్వీసింగ్ స్టేషన్ లతో పాటు బహుళ అంతస్తుల భవనాలు వెలిశాయి. గతంలో ఈ ఆక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులకు పలు ఫిర్యాదులు అందిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో భారీ వర్షాలు కురిసినప్పుడు, హుస్సేన్ సాగర్ గేట్లు తెరిచినప్పుడు కాలువలు వరద ప్రవాహం పెరిగి పర్యవాహక ప్రాంత బస్తీలు ముంపుకు గురవుతున్నాయి. ఈ ప్రాంతంలో వరద నీటి కాలువవెంట ఆక్రమ నిర్మాణాలు పెరిగి, వరద నీరు వెళ్లేందుకు వీలు లేక చుట్టుపక్క ప్రాంతాల బస్తీలు ముంపుకు గురి కావాల్సి వస్తుందని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లోనైతే ఏకంగా కాలువలోనే పిల్లర్లు వేసి నిర్మాణాలు చేపట్టారని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా హైడ్రా ఉన్నతాధికారుల బృందం హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువ పరివాహక ప్రాంతాల్లో సర్వేను నిర్వహించి ఆక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



నారాయణపేట మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామంలో ఆదివారం చెరువులు ఈతకు వెళ్లిన చిన్నారులు మృతి చెందిన వారిలో ప్రీతి(13) రోహిత్(11) ఇద్దరు వేటకు వెళ్లి మృతి చెందారు.

– నారాయణపేట, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):

## వరద భీభత్సంతో రాక పోకలకు ఆటంకం



**అశ్వారావుపేట, సెప్టెంబర్8 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షం మల్లాయిగూడెం గ్రామంలో తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ప్రధాన రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ కారణంగా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని పలు రోడ్లు, వీధులు పూర్తిగా నీటమునిగాయి. చెరువుల్లా మారిపోయాయి. అనేక ఇళ్లు నీటిలో చిక్కుకుపోయాయి, ప్రజలు ఇళ్లలోనే నిరాశ్రయులుగా ఉన్నారు. వరద పరిస్థితులు భయానకంగా మారిన నేపథ్యంలో పంటలు దెబ్బతిన్నాయి, రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు నీటమునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి విపత్తుల్లో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని,సహాయ చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉంది. నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు, బాధితులను ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరారు.

## వినాయక మంటపంలో కరెంట్ షాక్ : యువకుడి మృతి



**నల్లకుంట, సెప్టెంబర్ 8(నిఘా న్యూస్):** నల్లకుంట రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో కరెంట్ షాక్ తగిలి ఓ యువకుడు మృతి చెందాడు. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. నల్లకుంట రైల్వే ట్రాక్ సమీపంలోని నారాయణ కాలేజీ ఎదురుగా కొంతమంది యువకులు శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక మండపం ఏర్పాటు చేశారు. ఆదివారం మంటపం వద్ద ఉన్న లౌడ్ స్పీకర్ పాడైపోవడంతో యువకులు దానికి మరమ్మతులు చేయించారు. సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో మరమ్మతు చేసి తీసుకొచ్చిన లౌడ్ స్పీకర్‌ను అసోసియేషన్ సభ్యుడైన పద్మ కాలనీకి చెందిన పాండు(26) మంటపం పైన ఫిట్ చేసి కరెంట్ కనెక్షన్ ఇస్తున్నాడు. అయితే అక్కడ వేలాడుతున్న కరెంటు తీగ పాండుకు తగలడంతో అతను విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీంతో స్నేహితులు అతడిని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించగా అప్పటికే పాండు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న నల్లకుంట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాధితులందరినీ ఆదుకునే బాధ్యత పొంగులేటిది

- తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ
- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 8(నిఘా న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని,బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు.నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు.అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు.క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం విస్తరణపై సమీక్షా సమావేశం

### కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**మధురపూడి, సెప్టెంబర్ 8 (నిఘ న్యూస్):** మధురపూడి విమానాశ్రయ సమావేశ మందిరంలోఎయిర్ పోర్ట్ ఎక్స్ టెన్షన్ పై, పనుల పురోగతీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, బత్తుల బలరామకృష్ణ, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# ట్రస్ట్ భూములలో విద్యాలయాలు నిర్మిద్దాం

- విద్యా వికాస్ ట్రస్ట్ సమితికి తాండూరు పట్టణ కేంద్రంలో 33ఎకరాల భూములు
- విద్యా వికాస్ సమితి ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ శేశిప్రభ మాణిక్ రావు



**తాండూరు, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలో ఉన్న విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూములు తాండూరు నియోజకవర్గ విద్యార్థులకే చెందాలని విద్యా వికాస్ సమితి ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ శేశిప్రభ మాణిక్ రావ్ వెల్లడించారు. కబ్జా దారుల నుంచి విద్యా వికాస్ ట్రస్టు భూములను విడిపించడానికి తాండూరు నియోజకవర్గ ప్రజలు ఏకతాటిపైకి రావాలని కోరారు. స్వర్గీయ మాజీమంత్రి మాణిక్ రావు మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకుని విద్యా వికాస్ సమితి ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ శేశిప్రభ తాండూర్ పట్టణ కేంద్రానికి సందర్శించి స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

వీరితోపాటు మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ట్రస్టు సభ్యులు రుద్రారం లక్ష్మారెడ్డి, రఘు ముదిరాజ్, రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని 33 ఎకరాల భూములు విద్యా వికాస్ ట్రస్ట్ సమితికి చెందినవే అని స్పష్టం చేశారు. కొందరు తాండూర్ వ్యక్తులు విద్యా వికాస్ సమితి భూములను కబ్జా చేశారని, ఈ విషయంలో హైదరాబాద్ న్యాయస్థానం ట్రస్టు భూములు విద్యా వికాస్ సమితి ట్రస్ట్ కే చెందుతాయని తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయితే కబ్జాదారులు ఇది జీర్ణించుకోలేక ఢిల్లీ న్యాయస్థానానికి వెళ్లారని తెలిపారు. ఢిల్లీ న్యాయస్థానంలో సైతం విద్యా వికాస్ సమితి ట్రస్ట్ పక్షాన తీర్పు వస్తుందని ఆకాంక్షించారు.

విద్యా వికాస్ సమితి ట్రస్టులో ఇకనుండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని విద్యావంతులను, మేధావులను, వ్యాపారస్తులను ట్రస్ట్ సభ్యులుగా సభ్యత్వం పొందడానికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. సమిష్టి కృషితోనే విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూములలో విద్యాలయాల నిర్మాణం చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూములలో ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాల, తదితర కళాశాలల నిర్మాణమై విద్యాభ్యాసం కొనసాగితేనే స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ ఆశయం నెరవేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జనగలాంచ జాతీయ రహదారి మూసివేత

### భారీ వాహనాలను నిలిపివేసిన పోలీసులు



**తాడ్వాయి, సెప్టెంబర్ 8 (నిఘా న్యూస్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా తాడ్వాయి నుండి పసర మార్గంలో లవ్వాల స్టేజి సమీపంలో జనగలాంచ వద్ద జాతీయ రహదారి 163 రోడ్డు కొంతమేర ఇరు ప్రక్కల కోతకు గురికావడంతో భారీ వాహనాలు వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో రోడ్డు మరమ్మత్తులు జరిగే వరకు పోలీసులు భారీ వాహనాలను నిలిపివేశారు. కాగా ప్రస్తుత ప్రయాణం కొరకు ఆర్టీసీ బస్సులను, చిన్న వాహనాలను పంపించడం కోసం ఆదివారం పసర సిఐ రవీందర్, తాడ్వాయి మండల ఎస్ఐ. శ్రీకాంత్ రెడ్డిలు రోడ్డుపై ఇరువైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com